WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 14 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 105
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఈవీఎంలు పూర్తిగా సురక్షితం

### ఎవరూ ట్యాంపర్ చేయలేరు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడి

భారతదేశంలో ఉపయోగిస్తున్న ఈవీఎంలు పూర్తిగా సురక్షితమని, వాటిని ఎవరూ ట్యాంపర్ చేయలేరని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. యూఎస్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ తులసీ గబార్డ్, కాంగ్రెస్ నాయకుడు రణ్‌దీప్ సుర్జేవాలా ఈవీఎంల విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తిన నేపథ్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఈ విధంగా స్పందించారు. భారతదేశంలో వాడుతున్న ఎలక్ట్రానిక్


మిగతా 2 లో..



## నేడు జాతీయ సెలవుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 13: విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఎందుకంటే నేడు (ఏప్రిల్ 14న) అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యాసంస్థలకు మరో రోజు సెలవు వచ్చింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న సెలవు దినంగా ప్రకటించారు. ఇప్పటికే.. ఏప్రిల్ 12 రెండో శనివారం, ఏప్రిల్ 13 ఆదివారం సెలవులు కావడంతో.. సోమవారం కూడా హాలిడే రావడం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి.ఇటీవల కేంద్ర ప్రభుత్వ సైతం కీలక నిర్ణయం

మిగతా 2 లో..




# భూ భారతికి నేడు శ్రీకారం

## నేటి నుండి భూభారతి రెవెన్యూ కొత్త చట్టం!

- భూభారతి పోర్టల్ ఆవిష్కరణ
- మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- శిల్పారామంలో ప్రారంభించనున్న సీఎం
- భూ వివాదాలకు చెక్ పెట్టేలా కార్యాచరణ

భూభారతి రెవెన్యూ కొత్త చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. శిల్పారామంలో అధికారు లు, మేధావుల మధ్య నేడు ప్రారంభించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నది. అయితే కొత్త చట్టంపై అన్నదాతలకు అవగాహన కలిగేలా రైతుల మధ్యే

మిగతా 2 లో..

## భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుంది

- సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి
- అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలి
- భద్రతాపరమైన సమస్యలు రాకుండా చూడాలి
- అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష
- భూములకు భద్రత కల్పించడమే ధ్యేయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలాల్లో అమలుచేయనున్న భూభారతి పోర్టల్‌పై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భూభారతి పోర్టల్ సోమవారం జాతికి అంకితమివ్వనున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుందని ఆకాంక్షించారు. అత్యాధునికంగా

మిగతా 2 లో..

## ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి

- దందాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు
- త్వరలో లబ్ధిదారుల జాబితా విడుదల
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయింపు
- మొదటి విడతలో 71వేల లబ్ధిదారులకు అందజేత
- ఇందిరమ్మ ఇళ్లపై సీఎం కీలక ఆదేశాలు
- ఇందిరమ్మ ఇళ్లపై సీఎం సమీక్ష



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. కమిటీలు తయారు చేసిన అర్హుల జాబితాను తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్‌లతో కూడిన మండల స్థాయి బృందం క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేసి, ధృవీకరించాలన్నారు. ఒకవేళ అనర్హులకు ఇండ్లు కేటాయించబడినట్లు తేలితే, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలి. దందాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు . ఇందిరమ్మ ఇళ్లు అత్యంత నిరుపేదలైన అర్హులకే

మిగతా 3 లో..

## కాల్పులు విరమించండి.. శాంతి నెలకొల్పండి

### మోదీ, అమిత్ షాలకు పీస్ డైలాగ్ కమిటీ లేఖ

గత కొంతకాలం నుంచి వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో ఎందరో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇకనైనా కాల్పుల విరమణ, శాంతి చర్చలు చేపడితే మంచిదని శాంతి చర్చల కమిటీ భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వము, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా – మావోయిస్టు పార్టీ %ళిజ్రూ× – మీుశీఅర్ ్రఘుతీఎరి% మధ్యన కాల్పుల విరమణ,

మిగతా 2 లో..



## కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరపాలి

- బిజెపి దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమించండి
- 21 ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మోదీ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా నిరసనలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

3 లో






# నేడు ఎస్సీ వర్గీకరణ జిఓ విడుదల చేస్తాం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ తెలంగాణలో సోమవారం నాడు కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీఓను విడుదల చేయనుంది. దాంతో దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీఓ విడుదల చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ రికార్డ్ క్రియేట్ చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపగా, ఆ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆమోదం తెలిపారు.సచివాలయంలో ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా సమావేశం అయింది. ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఅధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ నేడు ఉదయం 11 గంటలకు మరోసారి బేటీ కానుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిగతా 2 లో..

## జానారెడ్డి ధృతరాష్ట్రుడు, దుర్మార్గుడు

- మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుకుంటున్నారు
- మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదు
- సామర్థ్యం బట్టి మంత్రి పదవి వస్తుంది
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తనకు మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుకుంటున్నారని.. తనలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదే పదే అడగడం బాధేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదని.. సామర్థ్యం బట్టి వస్తుందని పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్న జానారెడ్డి ధృతరాష్ట్రుడు లాంటోడని రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అతడి వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిన ఓ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మంత్రి పదవి అంశంపై స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నాకు మంత్రి పదవి ఇస్తే కిరీటం కాదు ఒక బాధ్యతగా వ్యవహరిస్తా. నాలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదేపదే అడుగుతుంటే చాలా బాధేస్తుంది' అని పేర్కొన్నారు. 'ఒకాయన అంటాడు ఒక ఇంట్లో ఇద్దరి

మిగతా 2 లో..





## ఒకే తప్పును మళ్లీ చేయవద్దు..

### జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

- ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మి తీవ్రంగా నష్టపోయారు
- అబద్ధపు హామీలతో ప్రజల జీవితాలు ఛిద్రం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి వంటి మోసగాడిని నమ్మి తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రం ఇప్పుడు చిప్ప చేతికి తీసుకున్నట్లుగా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మల్కాజిగిరిలో పార్టీ కార్యకర్తల సమావేశంలో

మిగతా 2 లో..



## పలు జిల్లాల్లో వడగళ్ల వాన

### రాష్ట్రంలోని పలుచోట్ల ఈదురుగాలులు

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. జనగామ జిల్లాలో పలు గ్రామాల్లో ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన వర్షం కురిసింది. జనగామ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షపు నీటికి ధాన్యం కొట్టుకుపోయింది. జనగామ, లింగాల గణపురం, రఘునాథపల్లి

మిగతా 2 లో..

# సంపాదకీయం

## అతి పెద్ద దౌత్య విజయం

ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత ప్రక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోదీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

# ఒకే తప్పును మళ్లీ చేయవద్దు..

మొదటిపేజీ తరువాయి..

ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్కసారి మోసపోతే మోసగాడి తప్పు, కానీ మళ్లీ మళ్లీ మోసపోతే అది మన తప్పే. ఈసారి ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను ఓడించాలి" అని ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు కష్టాల్లో కూరుకుపోయారని, హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు."ఒకే తప్పును మళ్లీ చేయకండి. జీహెచ్ఎంసీతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టండి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం చీకటిలోకి వెళ్తున్నా, రేవంత్ రెడ్డి మాత్రం ఆనందంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. "రేవంత్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వారి వైఫల్య పాలన" అని ఆయన నిప్పులు చెరిగారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే మార్పు సాధ్యమని ఆయన నిరూపించారు" అని కేటీఆర్ పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడానికి శ్రమిస్తున్నారని తెలిపారు."ఏ ఎన్నికైనా, ఏ సందర్భమైనా, ఈసారి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమే" అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ 25 ఏళ్ల ప్రయాణాన్ని ఘనంగా జరుపుకుందాం. ఇది తెలుగు రాష్ట్రాల్లో రెండో ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ జరిగింది. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.




# భూ భారతికి నేడు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

ప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడుచింతల పల్లిలో రైతుల మధ్య గొప్పగా ఆవిష్కరించింది. చట్టం అమల్లోకి రాగానే గులాబీ కార్యకర్తలు ఊరూరా ఎండ్లబండ్లతో ర్యాలీలు తీశారు. అయితే ఇప్పుడు అన్నదాతల సమస్యలను పరిష్కరించేలా ఏడాదిన్నర కష్టపడి ప్రజామోదంతో తీసుకువస్తున్న ఆర్వోఆర్ -2025 లాంచ్ ప్రోగ్రామ్ ను సాదాసీదాగా నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయించడం రైతాంగానికి నిరాశకు గురి చేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధానాంశాల్లో ధరణి పోర్టల్ వైఫల్యం ఒకటి. అందుకే తమ భూములు ఎక్కడికీ పోవని ధైర్యం, నమ్మకం కల్పించేలా భూభారతి అమలుకు శ్రీకారం చుట్టాలని ధరణి బాధితులు కోరుతున్నారు. సన్నబియ్యం పంపిణీలో తప్పా.. ఇతర సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రాజ్యాం గం ప్రకారం అప్పీల్ వ్యవస్థ ఉండేలా తీసుకువస్తున్న భూభారతిపై ప్రచారంలో సైతం వెనకబడి ఉన్నామని కార్యకర్తలే విమర్శిస్తున్నా రు. ధరణికి, భూ భారతికి మధ్య తేడాలు ఏమేం ఉంటాయో కూడా జనానికి చేర్చకపోతే.. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతిప క్షాలదే పైచేయి అవు తుందని చెబుతున్నారు. మళ్లీ పట్వారీలు వచ్చేశా రంటూ బీఆర్ఎస్ చేసే ప్రచారానికి కౌంటర్ ఇవ్వలేకపోతే.. ఎందుకు గ్రామ రెవెన్యూ వ్యవస్థ ఎంత అవసరమో? అర్థమయ్యేలా చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తలెత్తుతాయన్న ఆందోళనను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించాలని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు అనుకుంటున్నారు.

# పలు జిల్లాల్లో వడగళ్ల వాన

మొదటిపేజీ తరువాయి..

మండలాల్లో వర్షం పలుచోట్ల వర్షానికి పంట నేలరాలింది. అకాల వర్షం తమను నిండా ముంచిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం, మొక్కజొన్న పంటలు తడిసిపోయాయి. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై అకస్మాత్తుగా వర్షం కురవడంతో కల్లాల్లో ఆరబోసుకున్న వరి ధాన్యం, మొక్కజొన్న పంటలకు టార్పాలిన్ కవర్లు కప్పుకునే సమయం రైతులకు లేకుండా పోయింది. అరుగాలం పండించిన పంట అకాల వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి, నాగారం మండలాల్లో వర్షం పడుతోంది. పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోంది. యాదాద్రి జిల్లా అడ్డగూడూర్ మండలం చిర్రగూడూరు, శాలిగౌరారంలో వడగళ్ల వాన పడుతోంది. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి ధాన్యం, మొక్కజొన్న తడిసింది. అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టం చేకురిందని వాపోతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఉరుములు మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. పలు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

## కాల్పులు విరమించండి.. శాంతి నెలకొల్పండి

మొదటిపేజీ తరువాయి..

శాంతి చర్చల కోసం జోక్యం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేఖలు రాసింది. ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకత పేర్కొంటూ పీస్ డైలాగ్ కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్ర కుమార్ ఆదివారం నాడు ప్రధాని మోదీ, అమిత్ షాకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ' మేము పీస్ డైలాగ్ కమిటీ బాధ్యులము. ఈ కమిటీ పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. సిపిఐ - (మావోయిస్టు) పార్టీ, కేంద్ర ప్రభుత్వము మధ్యన కాల్పుల విరమణ - శాంతి చర్చల స్థాపన కోసం ఏర్పాటు అయింది పీస్ డైలాగ్ కమిటీ. ఇరు పక్షాల మధ్య శాంతియుత చర్చలను సులభతరం చేయడంకోసం, కాల్పుల విరమణను ప్రోత్సహించడం, హింసను అంతం చేయడానికి స్థిరమైన పరిష్కారాలను కనుక్కోవడం, ఇరు పక్షాలకు సూచనలు చేయటం కమిటీ ముఖ్య ఉద్దేశం. ఈ కమిటీలో సమాజంలోని వివిధ వర్గాల నుండి న్యాయ కోవిదులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు , మానవ హక్కుల నిపుణులు, జర్నలిస్టులు, ప్రజా నాయకులు భాగస్వాములుగా ఉన్నారు. మధ్య భారతదేశములో మావోయిస్టు పార్టీ సాయుధులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధులకు మధ్య జరుగుతున్న హింసా విధానాలకు సామాన్య ప్రజలు, ఆదివాసీలు జీవించే హక్కును కోల్పోతున్నారు. నిత్యం ఆయా ప్రాంతాలలో నెత్తుటి మధ్యలోనే ప్రజలు జీవిస్తున్నారు అని పత్రికలలో వస్తున్న వార్తలు చూసి



మేము కలవరపడుతున్నాం. ఇద్దరి హింసా విధానాల ఫలితముగా మహిళలు, పిల్లలు, యువత భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాలు, గూడేలు వదిలి తరలివెళుతున్నారని వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వాలు, రాజ్యాంగములో చెప్పిన విధంగా సంక్షేమ రాజ్యము ఏర్పాటు చేయుటకు సరియైన, తగినటువంటి వాతావరణం రోజురోజుకూ సమాజంలో క్షీణిస్తోందని ఆందోళన చెందుతున్నాము. మావోయిస్టు పార్టీ గెరిల్లాలు, ప్రభుత్వ బలగాల మధ్య జరుగుతున్న ఘర్షణను నివారించడానికి కాల్పుల విరమణ - శాంతి చర్చలు ఒక్కటే మార్గం అని ప్రజాస్వామిక వాదులముగా భావిస్తున్నాము. ఇరు పక్షాల మధ్య జరుగుతున్న ఈ సాయుధ సంఘర్షణ దేశంలోని అనేక ప్రాంతాలలో అశాంతి, మరియు ప్రాణనష్టానికి కారణమవుతోంది. మహిళలు మానభంగాలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు తల్లి తండ్రులను కోల్పోతున్నారు, గిరిజన సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పెద్దఎత్తున మానవ హక్కులకు విఘాతము కలుగుతున్నది, ఈ హింసా విధానాలు సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీస్తూ, అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నది. ఈ పరిస్థితుల దృష్ట్యా, భారత రాజ్యాంగం కల్పిస్తున్న సంక్షేమ రాజ్య స్థాపన కోసం మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని, దేశంలో రగులుతున్న హింసను, వాటి పరిణామాలను, పరిస్థితులను చక్కపెట్టాలని కోరుతున్నాం. ఇరు పక్షాలు కాల్పుల విరమణకు పూనుకునే విధంగా, ఇరు పక్షాలు శాంతి చర్చల వైపు ప్రయాణించే వాతావరణాన్ని కల్పించుటకోసం, ఈ దేశ భవిష్యత్తు కోసం మీ జోక్యం తక్షణావసరం ఉందని మీరు భావించాలి. దీనికి మీరు సానుకూలముగా స్పందిస్తారని ఆశిస్తున్నాం' అని పీస్ డైలాగ్ కమిటీ లేఖలో పేర్కొంది.

# భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుంది

మొదటిపేజీ తరువాయి..

భూభారతి వెబ్‌సైట్ ఉండాలని, భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూభారతి నిర్వహణను మంచి విశ్వసనీయత కల్గిన సంస్థకు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్‌డీ, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు. సోమవారం రోజున ముందుగా 3 మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలవుతుందని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం అవుతుందని అన్నారు. మే నెల మొదటివారంలో గ్రామపరిపాలనాధికారుల నియామకం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఆదివారం ఇష్టాగోష్టి నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అధికారంలో వస్తే ధరణి ()ని బంగాళాఖాతంలో కలుపుతామని మేమిచ్చిన హామీని నమ్మి.. ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం ఇందులో రెవెన్యూశాఖ మంత్రిగా భాగస్వామ్యం అయ్యే అవకాశం తనకు వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు. భూ భారతి చట్టాన్ని తొలుత మూడు



జిల్లాలలోని 3 మండలాలలో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నాం. ఈ 3 మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. భూభారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండమని గతంలో శాసనసభలోనే ప్రకటించాం, ఇప్పుడు కూడా మరో మారు స్పష్టం చేస్తున్నానని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భూములపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఒక భరోసా , భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించాం. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం. భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత గతంలో చెప్పినట్లుగానే ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి రిక్వెస్ట్ చేశారు. దాంతో మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను ఆగిపోయేలా చేయాలని చూస్తే చర్యలు తీసుకునేందుకు రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని పొంగులేటి తెలిపారు. కేంద్రప్రభుత్వ ఎన్ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది. మే నెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా క్రమ క్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ప్రయోగాత్మక గ్రామాలలో స్వయంగా పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. సంబంధిత జిల్లాల మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహించనున్నాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు 5 స్థాయిలలో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరణ చేశామన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తర్వాత సమస్యలు తగ్గితే ట్రిబ్యునల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మాడ్యూల్స్‌ను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గించాం, దీనివల్ల అందరికీ ఈ పోర్టల్ సులభతరంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

## ఈవీఎంలు పూర్తిగా సురక్షితం

మొదటిపేజీ తరువాయి..

ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) పూర్తిగా సురక్షితం. ఇవి ఇంటర్నెట్, బ్లూటూత్, ఇన్‌ఫ్రారెడ్‌కి కనెక్ట్ కావు. కనుక వాటిని హ్యాక్ చేయడం, ట్యాంపర్ చేయడం సాధ్యం కాదు. మీరు ఓటు వేసినప్పుడు, వీవీపాట్ స్లిప్ వస్తుంది. ఇప్పటి వరకు ఈవీఎంల్లో నమోదైన ఓట్లకు, వీవీపాట్‌లో వచ్చిన స్లిప్‌లకు మధ్య ఎలాంటి తేడా కనిపించలేదు. అంతేకాదు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా, సురక్షితంగా ఉండేలా భారత ఎన్నికల సంఘం చూసుకుంటుందని అన్నారు. ప్రతి ఓటర్ సరైన సమాచారాన్ని పొందేలా, పూర్తి భద్రతతో, పారదర్శకతతో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడడం ఎన్నికల కమిషన్ ప్రథమ ప్రాధాన్యత అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయ పౌరుడు తప్పనిసరిగా ఓటర్‌గా మారాలని ఆయన సూచించారు. ఝూర ండ్ పర్యటనలో ఉన్న సీఈసీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం)లను హ్యాకింగ్ చేయవచ్చని, దీనికి సాక్ష్యాలు కూడా ఉన్నాయంటూ ఇటీవలే అమెరికా జాతీయ నిఘా విభాగం అధిపతి తులసీ గబార్డ్ అన్నారు. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం తమ నిజాయితీని కచ్చితంగా నిరూపించుకోవాలని పేర్కొంది. "త్వరలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న వేళ ఈవీఎంలపై కలుగుతున్న సందేహాలకు ఎలక్షన్ కమిషన్ జవాబుదారీగా వ్యవహరించాల్సిన సమయమిది" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా అన్నారు.

## నేడు జాతీయ సెలవుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీన ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యాసంస్థలకు ఏప్రిల్ 14న సెలవు ఉండనుంది. అయితే.. ఈ వారంలోనే ఏప్రిల్ 18న గుడ్ ఫ్రైడే ఉంది. ఆరోజు స్కూళ్లకు సెలవు ఉండనుంది.

# జానారెడ్డి ధృతరాష్ట్రుడు, దుర్మార్గుడు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి పదవులు ఎలా ఇస్తారు? అని. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్‌లో యూసుఫ్ పటాన్, ఇర్ఫాన్ పఠాన్ ఇద్దరు అన్నదమ్ములు ప్రాతినిధ్యం వహిస్తే లేనిదే మంత్రి పదవులు ఇద్దరు ఇస్తే తప్పా' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది.. కాదు కెపాసిటిని బట్టి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జానారెడ్డిపై స్పందిస్తూ.. '30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి ఈరోజు రంగారెడ్డి, హైదరాబాద్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు వచ్చింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్‌లాంటి జిల్లాల్లో మంత్రులకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చినా ఎంపీలు గెలవలేదు. భువనగిరిలో ఒక ఎమ్మెల్యేగా నేను గెలిపించా' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించుకున్నారు.'కేసీఆర్‌ను గద్దె దింపాలని లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చా. కేసీఆర్‌ను గద్దె దింపిన అది నా కమిట్‌మెంట్' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరించారు. 'నా మంత్రి పదవి విషయంలో కొందరు దుర్మార్గులు జానా రెడ్డి లాంటి వ్యక్తులు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారు' అని మండిపడ్డారు. 'రాజగోపాల్ రెడ్డి అంటే గల్ల ఎగరేసుకొని ఉంటాడే తప్పా అడుక్కునే పొజిషన్లో ఉండడు' అని పునరుద్ఘాటించారు.

# నేడు ఎస్సీ వర్గీకరణ జిఓ విడుదల చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. రేపు ఉదయం ఎస్సీ వర్గీకరణ జి.ఓ విడుదల చేస్తామని తెలిపారు. జీవో మొదటి కాపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తామని చెప్పారు. తాజాగా జరిగిన సమావేశంలో సబ్ కమిటీ వైస్ చైర్మన్, మంత్రి దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఏక సభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, న్యాయ శాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఈ మార్చి నెలలో ఆమోదం తెలిపింది. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశ పెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఇది గొప్ప విజయం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. మరోవైపు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం కొనసాగుతోంది. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 1960 లోనే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య లాంటి దళితున్ని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నియమించింది. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘ కాలం కొనసాగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేశాం. అందుకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. వన్ మెన్ కమిషన్ ను ఏర్పాటు చేసి.. కమిషన్ ఇచ్చిన నివేదికను ఆమోదించాం. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి న్యాయం జరిగేలా పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. 2026 జనగణన పూర్తి కాగానే ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామని' సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## జనగామలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా కేంద్రంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా ఆదివారం రోజున రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్



చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అధ్యక్షులు సౌడ రమేష్ అన్న కొమురవెల్లి మండల అధ్యక్షులు బూర్గోజు నాగరాజు. తదితరులు పాల్గొనడం జరిగింది.

## వేములపల్లి సెంటినర్ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టలాదివారం ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సోదరులు

సాక్ష్యం న్యూస్ / ఏప్రిల్ 13/ వేములపల్లి
ప్రపంచ మానవాళి పాపపరిహారార్థం కోసం ఏసుక్రీస్తు ప్రభువు సిలువలో తన రక్తాన్ని చిందించి తిరిగి మూడవరోజు పునరుద్దానుడైనాడని పాస్టర్ రెవ. కొమ్ము హోసన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలతో కలిసి సంఘ పెద్దలు, సంఘస్తులు ఈత మట్టలు చేత



పట్టుకొని ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ హోసన్న మాట్లాడుతూ నాడు ఏసుక్రీస్తు ప్రభువు వారు సిలువ వేయటానికి ముందుగా ఎరుషలేం పట్టణంలో ఆ ప్రాంత ప్రజలు గాడిదపై ఏసుక్రీస్తు వారు ఊరేగింపుగా బయలుదేరి వెళుచుండగా ఖర్జూరపు మట్టలతో జయ జయ ద్వానాలు చేయుచు ఊరేగింపుగా అందరూ కలిసి ఉత్సవాలు జరుపుకున్నారని, దానికి నిదర్శనంగా ప్రతి ఏటా ఈత మట్టలతో క్రైస్తవ సోదరులు ప్రభువును స్తుతిస్తూ ర్యాలీగా బయలుదేరి క్రీస్తు సువార్తను ప్రకటిస్తూ రావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమతో పాటు తమ పొరుగు వారిని ప్రేమించాలని ఒకరి పట్ల ఒకరు సహోదర భావం కలిగి ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సెంటియాడి బాప్టి చర్చ్ సంఘ అధ్యక్షులు చెట్టిపల్లి శామ్యూల్ జాన్సన్, కార్యదర్శి దైద సాల్మన్ రాజ్, కోశాధికారి పుట్టల నతానియల్, ఉపాధ్యక్షులు పుట్టల జోసెఫ్ డేనియల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పుట్టల ఇమ్మానుయేల్, సండే స్కూల్ సూపరింటెండెంట్ పుట్టల విజయ ప్రేమ్ కుమార్, వైస్ సూపరిండెంట్ బొంగర్ల సమాధానం రాజ్, ఆడిటర్ అశోక్ కుమార్, సండే స్కూల్ టీచర్స్, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపు ను సందర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 సాక్ష్యం న్యూస్



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలోని రేషన్ దుకా ణాలను సందడించారు. అనంతరం విలేకరుల సమావేశంలో గాదె రాంబాబు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వం భాగం ప్రతి వ్యక్తికి5 కేజీలు ఇస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది మేమే సన్న బియ్యం అంటూ ప్రచారం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక వ్యక్తికి ఒక కేజీ మాత్రమే ఇస్తుంది కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పేరు చెప్పుకుంటూ రాజకీయ సబ్బం గడుపు కోవటం సిగ్గు చేటు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉచిత హామీలిచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు ఆడపిల్ల పెళ్ళికి తులం బంగారం, వృద్దాప్య పింఛను 4 వేలు, రైతుబంధు, రైతు రుణమాఫీ, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చింది కానీ ఇప్పటివరకు ఏదీ కాలేదు , చెప్పుకుంటూ పోతే మీ కాంగ్రెస్ పార్టీ చరిత్ర చీమలు పుట్టలాగ ఉంటుంది. మరిపెడ మండలంలోని బిజెపి కార్యకర్తలు ప్రతి రేషన్ దుకాణాలకు సందర్శించి ప్రజలకు సన్నబియ్యం ఇచ్చేది బిజెపి ప్రభుత్వం అని చెప్పాలి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మొద్దని రాష్ట్ర బిజెపి నాయకులు గాదె రాంబాబు కోరారు.

## శ్రీ గంగమ్మ తల్లి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ

**ముఖ్యఅతిథిగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం, రాంపురం గ్రామంలో శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దేవాలయ కమిటీ యాదవకులం సంఘం వారిచే శ్రీ శ్రీ గంగమ్మ తల్లి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పాల్గొన్నారు. వారి వెంట గాదె అశోక్ రెడ్డి , రామడుగు అచ్యుత రావు , కొమ్ము నరేష్ , గుగులోత్ వెంకన్న , గుగులోతు రాంబాబు , తేజావత్ రవీందర్ , తాళ్లపల్లి రఘు , హరిచరణ్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి , దయాకర్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి , రంగారెడ్డి, దిగజార్ల ముఖేష్ , రాంపల్లి రవి , పరుశరాములు , రంజిత్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరుపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సీపిఐ ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర సమితి సభ్యుల సమావేశం శివనగర్ లోని సిపిఐ వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఎన్ కౌంటర్ సరికాదని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టు బడీ దారి వర్గాలకు , కార్పొరేట్ శక్తులకు మేలు జరిగిందే తప్ప పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కార్పొరేట్ వర్గాలకు వేలకోట్ల రాయితీ




ఇస్తూ పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తూ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే విపక్షాలపై ఈడి , సీబీఐ , ఈసీలను ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ఇటీవలే వంట గ్యాస్ ధరలను అమాంతం పెంచి పేద ప్రజలపై భారాలు మోపారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో విఫలం అయ్యారని అన్నారు. మోడీ ప్రభుత్వం దుష్పరిపాలనకు వ్యతిరేకంగా కలిసి వచ్చే లౌకిక శక్తులతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న మోడీ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు , జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి , మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి , వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి , హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కోరమీ రాజ్ కుమార్ , ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్ , పంజాల రమేష్ , ఆదరి శ్రీనివాస్ ,ఎస్.కె భాష్మియా, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ , ఎన్ అశోక్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ "జయంతి వేడుకలకు రండి..తరలి రండి..

నేడు కంభంకు విశ్రాంత అదనపు డిజిపి డా"కె" బాబురావు రాక..?

ప్రజాస్వామ్య పునర్నిర్మాణం మాజీ ఐఏఎస్ "సామ్యూల్ ఆనంద్ కుమార్

డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ దృక్పథం పై విశ్రాంత యస్ ఐ డా"కె" రాజశిఖామణి

పిఏఎఫ్ ఆధ్వర్యంలో డా " భీమ్ రావు అంబేద్కర్ జయంతి..?

ముక్కలవుతున్న భారతదేశం డా " పులుగుజ్జు సురేష్

సభ అధ్యక్షులుగా పి.ఎ.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్...

ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే పిఎఫ్ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ " కంచర్ల నాగేశ్వరరావుగౌడ్

బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:
డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ అసాధారణ వ్యక్తి.వ్యక్తి అనడం కంటే ఆయనను ఒక శక్తిగా చెప్పుకోవచ్చు.ఎందుకంటే ఆయన భారత దేశపు న్యాయవేత్త..ఆర్థికవేత్త..సంఘ సంస్కర్త..రాజకీయవేత్త..అన్నింటికి మించి భారత రాజ్యాంగ రూపకర్త.అంతటి మహనీయుడి 134 వ జయంతి వేడుకలను ప్రకాశంజిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో గల కంభం మండల కేంద్రంలోని "ఉదయగిరి బృందావనం గార్డెన్ "లో ఉదయం 10 గంటలకు నేడే ఘనంగా పీపుల్స్ యాక్షన్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ " కె బాబురావు " ,విశ్రాంత ఐఏఎస్ " సామ్యూల్ ఆనంద్ కుమార్ " , విశ్రాంత జిల్లా ఎస్పీ " డాక్టర్ కె రాజశిఖామణి ",మరియు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,పిఏఎఫ్ వ్యవస్థాపకులు,బిర్సాముండా జాతీయ అవార్డు గ్రహీత డా " పులుగుజ్జు సురేష్ లు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా కంభం పట్టణంలో గల కందులాపురం సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ అనంతరం,పీపుల్స్ యాక్షన్ ఫోరం కమిటీ సభ్యులందరితో కలిసి ర్యాలీగా బయలుదేరి ఉదయగిరి బృందావనం గార్డెన్ సభ ప్రాంగణానికి చేరుకొని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రముఖ మేధావులు,ప్రముఖ ఉద్యమ నాయకులు, పాత్రికేయులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,విద్యార్థి సంఘం నేతలు తదితరులు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా పిఏఎఫ్ పిలుపునివ్వడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 13, సాక్ష్యం న్యూస్:
1998-1999-2000 బ్యాచ్ మరిపెడసిద్ధార్థ స్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత బాల్య మిత్రులందరం ఒకేచోట కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది గురువులని పూజించుకున్నాం.. సన్మానాలు చేశాం.. మరొక్కమారు వారి మంచి




మాటలని విన్నాం.. చిన్ననాటి మిత్రులతో ఆనాటి జ్ఞాపకాలను, చేసిన చిలిపి పనులను, మా గురువులతో వీపులు వాయించుకున్న సందర్భాలని అన్నింటిని గుర్తు చేసుకున్నాం . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి , సునీత, విద్యాసాగర్ రెడ్డి, విజయ్ కుమార్, కృష్ణారెడ్డి, బ్రహ్మచారి, శేఖర్, అమీన్, సంధ్యారాణి, శిరీష్, విద్యార్థులు డాక్టర్ రవి గంధసిరి కృష్ణ, కిషన్, భూక్య కృష్ణ, బిక్షపతి, అర్చన, లక్ష్మి, సుహాసిని, బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**గ్రామ గ్రామాన దొడ్డి కొమరయ్య విగ్రహాల ఏర్పాటు చేయాలి..**

**రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటం చేస్తాం..**

**యాదవుల ఆత్మగౌరవానికి కై పోరాడుదాం..**

**తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, సాక్ష్యం న్యూస్:
యాదవులు వర్గాలుగా విడివిడిగా ఉంటే రాజ్యాధికారం రాదని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తేనే రాజకీయంగా ఎదుగుతామని, రాజ్యాధికారం సాధిస్తామని అని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా ఉద్యమ పోరాటం చేస్తామని యాదవులకు రాజ్యాధికారం వచ్చేవరకు ఉద్యమాలు చేస్తామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ స్థానాలలోనే కాక జనరల్ కేటగిరి అవకాశమున్న ప్రతి చోట యాదవులు పోటీచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన దొడ్డి కొమరయ్య విగ్రహాలు నెలకొల్పి స్ఫూర్తి నింపుతామని అన్నారు.. అలాగే 50 సంవత్సరాల నిండిన ప్రతి యాదవులకు తెలంగాణ ప్రభుత్వం 3000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని గొర్రెల మేపుకొనుటకు కేటాయించాలని,



ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రతి యాదవ కుటుంబానికి పది లక్షల రూపాయల ఎక్స్రేసి ఇవ్వాలని, యాదవ కుటుంబంలో చదువుకొని ఉద్యోగం రాని ప్రతి నిరుద్యోగ యువకులకు ప్రభుత్వమే 10 లక్షల రూపాయలు కేటాయించి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఎలక్షన్ పరిశీలకులుగా ఆయన వ్యవహరించారు. తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ సలహా దారులుగా బోర గంగయ్య యాదవ్,జిల్లా అధ్యక్షులుగా కల్లంచర్ల తిరుపయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంపల్లి శ్రీనివాస్ యాదవ్,జిల్లా కార్యదర్శిగా దొడ్డ ఉపేందర్ యాదవ్,జిల్లా కోశాధికారిగా ఏల్పుల లింగయ్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులుగా కొమ్మనబోయిన వెంకన్న యాదవ్,జిల్లా మీడియా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొంపెల్లి భరత్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యులుగా లొడంగి శ్రీనివాస్,పాక బిక్షం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగరపు రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు బోర మల్లయ్య యాదవ్ యాదవ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి..


స్థాయిలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. కమిటీలు తయారు చేసిన అర్హుల జాబితాను తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్‌లతో కూడిన మండల స్థాయి బృందం క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేసి, ధృవీకరించాలన్నారు. ఒకవేళ అనర్హులకు ఇండ్లు కేటాయించబడినట్లు తేలితే, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలి. దందాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు . ఇందిరమ్మ ఇళ్లు అత్యంత నిరుపేదలైన అర్హులకే కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి. శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్ డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని అర్హులనే ఎంపిక చేయాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్‌లతో కూడిన బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హుడికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు చొప్పున, ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి 71 వేల లబ్ధిదారులతో ఒక జాబితాను సిద్ధం చేశారనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రామాన్ని వదిలేసి మిగతా గ్రామాల నుంచి ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటారు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితాను సిద్ధం చేశారు. ఆ జాబితాను ఈనెలాఖరు లోగా ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా లబ్ధిదారుడు సొంత ఖర్చులతో తన స్థలంలో పునాదులు తీసి బేస్‌మెంట్ వరకు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే లబ్ధిదారుడి బ్యాంకు అకౌంట్లో ప్రభుత్వం రూ.లక్ష జమ చేస్తుంది. మెజారిటీ లబ్ధిదారులకు డబ్బులు లేక నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు.

## జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13(సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన దుస్స ఉమా భర్త దుస్స శ్రీనివాస్ జ్ఞాపకార్ధంగా ఆదివారం




చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. వేసవి కాలంలో మూడు నెలల పాటు ఈ చలివేంద్రాలు నడుస్తాయని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో బురహాన్ పురం గ్రామంలో చలివేంద్రం దాతలు దుస్స ఉమా, సహా ఆర్డినేటర్ జజ్జూరి వాణి,డోనికేన ఉపేంద్ర,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు, గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంథేరి-కుర్లా రోడ్, అంథేరి ఈస్ట్, ముంబాయి-400093 contact No.022-68194000/022-66211000.

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కోసం)

క్రింద సంతకందారు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** యొక్క అధీకృత అధికారి అయినందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12)తో చదవబడిన రూల్ 9 క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వడ్డీని నోటీసును స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని **డిమాండ్ నోటీసు** జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున కింద సంతకందారు అతనికి/ఆమెకు *[యాక్ట్], రూల్ 9తో చదవబడిన సెక్షన్ 13(4) క్రింద అందజేయబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీతకు మరియు సాధరణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధరణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరించడం జరుగుతుంది మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు సంబంధిత ప్రతి ఆస్తికి క్రింద పేర్కొన్న విధంగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/లోన్ అకౌంట్ నంబర్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | శ్రీను మాలోతు, రోజా మాలోతు, వాస్య నాయక్ మాలోతు /NLAP0112002185/ తిరుమల టాలీస్ x రోడ్ | ఇం.నం.: 1-68 రామచంద్రాపురం తండా, సింహపురి, మట్టమపల్లి, రామాలయం టెంపుల్ దగ్గర నల్గొండ, తెలంగాణ-508204 తూర్పు- సిసి రోడ్ & మెయిన్ బజార్, పడమర- మాలోతు అంజయ్య ఇల్లు, దక్షిణం- సిసి రోడ్ & మెయిన్ బజార్, ఉత్తరం- మాలోతు కమల్ల ఇల్లు | 15-01-2025 & రూ. 256010/- | 10-04-2025 |

తేది: 14/04/2025 ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఘనంగా వరవర రంగనాయక స్వామి కళ్యాణం

కోదాడ ఏప్రిల్ 13 (సాక్ష్యం)



మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, హిమబిందు సుమన్ రెడ్డి, నారపరెడ్డి, ధర్మకర్తలు సైదులు, నాగలక్ష్మి, లింగంపల్లి భిక్షం, సీతయ్య, నాగేశ్వరరావు, గురవయ్య, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు,





శ్రీనివాసరెడ్డి, బండి సత్యం, ఇర్ల అప్పిరెడ్డి, కొండా నర్సింహారావు, భూక్యా లక్ష్మణ్, బుచ్చులు, నాగేశ్వరరావు, చారి, బసవయ్య, జనార్ధన్, రాధాకృష్ణమూర్తి, రాంబాబు, ఓరుగంటి సత్యనారాయణ, మదార్, లక్ష్మయ్య, బండి చిన కోటయ్య, నర్సయ్య, కాసాని సత్యం, బాలెబోయిన సత్యనారాయణ, పిట్టల శ్రీనివాసరెడ్డి, బ్రహ్మారెడ్డి, శంభిరెడ్డి, పోతురాజు రంగయ్య, రాములు, కొండా చెన్నయ్య, వెంకటేశ్వర్లు, బత్తినేని సైదులు పాల్గొన్నారు.

## మిత్రమండలి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కోదాడ ఏప్రిల్ 13 (సాక్ష్యం)

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక




స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పొట్ట శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా కాసాని సత్యం మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాసాని సత్యం, అంచూరి చెన్నారెడ్డి, కొత్తపల్లి ఉపేందర్, వట్టే వీరబాబు, నర్సిరెడ్డి, మౌలానా, బల్గూరి హుస్సేన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా మట్టల పండుగ

కోదాడ ఏప్రిల్ 13 (సాక్ష్యం)

స్థానిక బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో ఈ పండుగ





సందర్భంగా యేసు ప్రభు వారు గుడ్ ఫ్రైడే కి ముందు పరిశుద్ధ యెరూషలేములో ప్రవేశించిన రోజును ఖర్జూర మట్టలు చేతపట్టి వీధుల్లో తిరుగుతూ సాత్వికమును ఆయన మంచితనమును తెలియజేస్తూ గాస్పల్ పత్రికలు పంచుతూ సంఘ కార్ వారిచే పరిశుద్ధ గీతాలాపన చేస్తూ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు అని అన్నారు. కోటయ్య జగ్గు జాన్ జగ్గు నాయక్ విజయానంద్ శ్యామ్ బాబు స్టీఫెన్ మోజస్ రాంబాబు ఏసుష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు సంఘాలపై అవగాహన లేని వారు యూనియన్ నాయకులా?

-దశాబ్దాల పాటు ఐజేయూలో పని చేసిన నేతలను గుర్తుపట్టని స్థితిలో అధ్యక్ష, కార్యదర్శులు

-జిల్లా అధ్యక్షుడిగానైనా సంఘం ఆఫీసులో పరిచయం చేశారా?

-ఒకసారి గత కమిటీలో పనిచేసిన నేతల వివరాలు తెలుసుకోవాలని సూచన

-టీయూడబ్ల్యూజే (ఐజేయు)కి రాజీనామా చేసిన రంగారెడ్డి జిల్లా నేతలు రఘుపతి, గణేష్

రంగారెడ్డి బ్యూరో,ఏప్రిల్ 13(సాక్ష్యం): జర్నలిస్టుల సమస్యలు, జర్నలిస్టు సంఘాల పట్ల కనీసం అవగాహన లేని వ్యక్తులు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చెలమణి అవుతూ... జర్నలిస్టు సంఘాల పట్ల ఆనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కి ఇటీవల రాజీనామ చేసిన సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్ లు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తామేనని చెప్పుకుంటున్న వ్యక్తులు తమపై చేసిన వాఖ్యల ద్వారా జర్నలిస్టు సంఘాలతో వారికున్న సంబంధాలు యేపాటివో స్పష్టమైందని అన్నారు. జిల్లా అధ్యక్ష స్థాయికి చేరుకున్న వ్యక్తి ఒకసారి గత కమిటీ నాయకుల వివరాలను ఇప్పటికైనా సంఘం కార్యాలయం నుంచి తెప్పించుకొని చూసుకోవాలని గుర్తు చేశారు. పెద్దల మెప్పుతో పదవులు పొందిన వారికి సంఘంలోని సభ్యులు, కమిటీలో పనిచేసిన వారు ఎలా తెలుస్తారని విమర్శించారు. వ్యవస్థగా నడవాల్సిన సంఘం ఒకరిద్దరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందనే ఆవేదనతోనే జర్నలిస్టులంతా ఆ సంఘానికి దూరమవుతున్నారని, భవిష్యత్తులో ఇంకా చాలామంది దూరమయ్యేది ఉందని పేర్కొన్నారు. ఎలాగోలా అధ్యక్ష పదవిలోకి వచ్చి నెలరోజులు పూర్తి చేసుకున్న మిమ్మల్ని ఇప్పటికైనా యూనియన్ ఆఫీసు మెట్లు ఎక్కనించారా..? ఒకసారి చెక్ చేసుకోవాలని హితువు పలికారు. జిల్లా అధ్యక్షుడి హోదాలో నిన్ను యూనియన్ కార్యాలయంలోకి గనుక రానిస్తే... ఒకసారి రంగారెడ్డి జిల్లా పాత కమిటీల నియామకం, జిల్లాలోని మండలాల కమిటీల ఎంపిక తీరు, అందులోని సభ్యుల వివరాలు, ఇటీవల సంఘాన్ని వదిలిన వారు యూనియన్ పిలుపుమేరకు చేసిన పోరాటాల వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని వారు సూచించారు. మేమంతా రోడ్లపై ధర్నాలు చేసేటప్పుడు మీరెక్కడున్నారో ఒకసారి గుర్తు తెచ్చుకుంటే అంతా మీకే అర్థమవుతుందని హితువు పలికారు. మాపై మీరు చేసిన వ్యాఖ్యల ద్వారా సంఘంపైన, జర్నలిస్టుల సమస్యలపైన అవగాహన లేనిది ఎవరికో జర్నలిస్టు లోకానికి అర్థమవుతుందని వారు పేర్కొన్నారు.

## ధాన్యం అమ్మటానికి వెళ్తే సూర్య తేజ మిల్లు యాజమాన్యం రైతుపై దాడి

### బాధితుడు ఆసుపత్రి పాలు

### - న్యాయం చేయాలంటూ రూరల్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్)





ధాన్యం అమ్మటానికి వెళ్తే సూర్య తేజ మిల్లు యాజమాన్యం దాడి చేశారంటూ మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ముందు బాదాలపురం గ్రామ రైతులు, బాధిత కుటుంబ సభ్యులు న్యాయం చేయాలంటూ ధర్నాకు దిగారు. కొనుగోలు చేయాలని వెళ్తే మేము కొనము మీకు వేరే వాళ్ళ ధాన్యం మేము ఎందుకు కొనాలి అంటూ వాగ్వివాదం కు దిగారని, నానా దుర్భాషలాడుతూ శివనేని నాగరాజుని విచక్షణారహితంగా మిల్లు యాజమాన్యం వివరాలకు వెళ్తే శనివారం సూర్యతేజ మిల్లుకి శివనేని నాగరాజు ధాన్యాన్ని కొట్టారని, పోలీసులు వచ్చినప్పటికీ మిల్లు యాజమాన్యానికే సపోర్ట్ చేస్తూ పోలీసులు కూడా లాక్కెళ్ళి జీపులో పిడుగుద్దులు గుద్దుతూ వాహనం ఎక్కించారని బాధ్యత కుటుంబ సభ్యులు తెలిపారు.

ధాన్యం అమ్మడానికి వస్తే కొట్టడం ఏంటి అని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని శనివారం మధ్యాహ్నం రూరల్ పోలీస్ స్టేషన్ ముందు బాధిత కుటుంబ సభ్యులు రైతులు ధర్నాకు దిగారు. వెంటనే రూరల్ ఎస్సై లక్ష్మయ్య పోలీస్ స్టేషన్ కి చేరుకొని సిసి ఫుటేజ్ ఆధారంగా ఎవరు గొడవ దిగారు అన్న విషయాన్ని పరిశీలిస్తున్నామని, ఎవరికి అన్యాయం జరిగిన ఊరుకునేది లేదని బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో పోలీసులు ధర్నాలు విరమింప చేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నా కుమారుడు నాగరాజును విచక్షణ రహితంగా పిడిగుద్దులు గుద్దడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా శ్వాస సంబంధిత ఇబ్బంది ఉందని ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేయడంతో ఐసీఈలో చికిత్స పొందుతున్నాడన్నారు. ఇంత జరిగిన కనీసం మిల్లు యాజమాన్యం హాస్పటల్ వద్దకు వచ్చి పరామర్శించ లేదని పోలీసులు కూడా ఏం జరిగింది అని కూడా విచారణ చేయలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## విపత్తు స్పందన అగ్నిమాపక సేవల పోస్టర్ ఆవిష్కరణ

### అగ్నిమాపక వారోత్సవాలు

ఏటూరు నాగారం. ఏప్రిల్ 13(సాక్ష్యం న్యూస్): విపత్తు స్పందన అగ్నిమాపక సేవల పోస్టర్ ను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరణ చేయడం జరిగింది. విద్యుత్ ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాలు, జాగ్రత్తలు ఇతర సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. బి.ఐ.ఎస్. స్టాండర్డ్ ఎలక్ట్రిక్ ఉపకరణాలను మాత్రమే అన్ని ప్రదేశాలలో ఉపయోగించండి అన్నారు. విద్యుత్ మరమ్మతులును క్వాలిఫైడ్ ఎలక్ట్రిషియన్ (%ుబ్ఖుశ్రీఅటఅవసజుశ్రీవషితీఅఎఖుఅ%) తో మాత్రమే చేయించండి. తెలిపారు లోపభూయిష్టమైన విద్యుత్ ఉపకరణాలను తక్షణమే మరమ్మతు చేయించాలి. లేదా మార్చి వేసి, సక్రమమైన వాటిని తీసుకోండి. అన్నారు అతుకులు కలిగిన విద్యుత్ తీగలను, లూజు వైరింగ్ను ఉపయోగించకండి. అన్నారు ప్లగ్ లేని వైర్ చివరలను సాకెట్లో ఉంచకండి.విద్యుత్ ద్వారా నడిచే రిఫ్రిజిరేటర్లను, ఒవెన్లను కిచెన్లో ఉంచరాదు. వాటిని ధారాళమైన గాలి, వెలుతురు ఉన్న చోట ఉంచండి. తెలిపారు ఎలక్ట్రిక్ వైర్లను కార్పెట్లకింద, చాపలకింద పోనివ్వకండి, వాటిని తొక్కితే షార్ట్ సర్క్యూట్ ఏర్పడే ప్రమాదముంది. అన్నారు హెచ్చువోల్టేజి నుంచి రక్షణ కోసం సరైన రేటింగ్ ఉన్న ఫ్యూజులను, మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్స్ ఉపయోగించండి. అన్నారు అధిక వోల్టేజి విద్యుత్ ఉపకరణాలకు ఎర్తింగ్ ఉన్న 3. పిన్ సాకెట్స్ తప్పని సరిగా వాడండి. ఈ గృహము నుండి ఎక్కువ సమయం బయటకు వెళ్ళవలసినప్పుడు విద్యుత్ సరఫరా నిలిపి వేసి వెళ్లండి. లాప్ ట్యాప్ మరియు సెల్ ఫోన్ల ఛార్జింగ్ బెడ్ దగ్గర పెట్టకండి, షార్ట్ సర్క్యూట్ లేదా వేడి వల్ల అగ్ని ప్రమాదం సంభవించవచ్చును. విద్యుత్ పరికరాలకు నిప్పంటుకుంటే నీళ్లతో ఆర్పవద్దు. దీని వల్ల కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయం కలగవచ్చు. వెంటనే కరెంటు ఆఫ్ చేయండి. పొడి ఇసుకతో లేదా కార్బనైఅక్సైడ్ %జుఞఅఅస్త్రబఅంస్త్రవ% తో మంటను ఆర్పండి అన్నారు విద్యుత్ ప్రవహించే తీగలయందు మనుష్యులు చిక్కుకున్నప్పుడు విద్యుత్ నిరోధక పరికరాలు అనగా రబ్బరు బ్లౌజులు, పొడుగాటి కర్రను ఉపయోగించి రక్షించండిని తెలిపారు ఎలక్ట్రిక్ షాక్కు గురైన వ్యక్తికి అధిక మోతాదులో నీటిని ఇవ్వండిఅన్నారు తీ స్విచ్ రూమ్స్ లో చెత్త వేయకండి. అన్నారు విద్యుత్ సంభందించి ఎలాంటి సహాయానికైనా 1555333 కి కాల్ చేయండి అన్నారు అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 సమాచారం అందించండి అన్నారు అగ్ని నివారణ పట్ల అవగాహన పెంచుదాం. సురక్షిత%శీ%. ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తాజుద్దీన్.అగ్నిమాపక సిబ్బంది పోలీస్ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు




## పుచ్చకాయపై అంబేద్కర్ చిత్రంను రూపొందించిన కళాకారుడు సైదులు

కోదాడ ఏప్రిల్ 13 (సాక్ష్యం)

కోదాడ పట్టణానికి చెందిన ప్రపంచ రికార్డు గ్రహీత రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత సూక్ష్మ కళాకారుడు




తమలపాకుల సైదులు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పుచ్చకాయపై అంబేద్కర్ చిత్రమును చెక్కడం జరిగింది గతంలో సబ్బుపై అంబేద్కర్ చిత్రమును చెక్కడం జరిగింది ఎన్నో సూక్ష్మ కళా రూపంలో తయారుచేసి ఎన్నో రికార్డులను అవార్డులను కైవసం చేసుకోవడం జరిగింది.

## బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ డివిజన్ ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్)

నల్గొండలో బీపీ మండల్ 43 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించిన బీసీ



యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ మాజీ ముఖ్యమంత్రి బీపీ లా ఆరాధ్య దైవం బీసీల కోసం దేశమంతా పర్యటించి బీసీల సామాజిక ఆర్థిక పరిస్థితులను గుర్తించి మండల కమిషన్ ద్వారా 27 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టి మహనీయుడు బీపీ మండల్ అని ఆయన అన్నారు నిత్యం బీసీల కోసం కృషిచేసిన గొప్ప మహనీయుడు బీపీ మండల్ బీసీలందరూ బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు వెనుకబడిన తరగతులు విద్య ఉద్యోగం రాజకీయ సామాజిక రంగాల్లో ముందుండాలని ఆనాడు ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో . స్వర్ణాల వెంకన్న యాదవ్, అశోక్ యాదవ్, ఉపేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో ఘనంగా మట్టల ఆదివారం

హత్నూర (సాక్ష్యం): సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కొన్యాల, చీకుమద్దూర్, కాసాల, దౌల్తాబాద్, ముచ్చర్ల, రెడ్డిపాలెం, హత్నూర, తదితర గ్రామాలలో ఘనంగా మట్టల ఆదివారం నిర్వహించారు. క్రైస్తవులు నిష్టతో ఉపవాస దినాలు పాటిస్తూ ఉదయాన్నే నూతన వస్త్రములు ధరించి ఈత మట్టలు చేత పట్టుకుని





ఆలయాల వద్దకు వచ్చి గ్రామాల్లో ప్రధాన విధుల గుండా సంగీత వాయిద్యములతో తిరుగుతూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాసాల రెవరెండ్ బి కాంతారావు గురువులు కొన్యాల రెవరెండ్ అమృత రావు గురువులు భక్తుల ఉద్దేశించి వాక్యోపదేశం చేశారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని పాప క్షమాపణ ఒకరిపై ఒకరు గౌరవం ఉంచుకోవాలని క్రీస్తు సన్మార్గంలో నడుస్తూ అన్ని మతాలను గౌరవిస్తూ శాంతి సమాధానం ప్రేమ కరుణ దయతో అందరు ముందుకు వెళ్లాలని వారు భక్త కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టరేట్ కమిటీ మెంబర్లు పాముల భాస్కర్, ప్రభాకర్, సుభాష్, సాగర్, సంఘ పెద్దలు లక్ష్మణ్, పురుషోత్తం, ఆశయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చివేత

ఏటూరు నాగారం ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్):
మండల కేంద్రంలోని అటవి శాఖ కార్యాలయం మూల మలుపుల వద్ద ఆదివారం రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను ఏటూర్ నాగారం స్థానిక ఎస్సై తాజుద్దీన్. రేంజ్ అధికారి అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో



వర్షానికి కంకర కొట్టుకుపోయిన గుంతలను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగింది. దీంతో వాహనాదారులకు రోడ్లపై గుంతల ప్రయాణం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారుల సేవలను ప్రజలు అభినందిస్తూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో అటవి శాఖ. పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### గుడుంబా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్

ఏటూరు నాగారం ఏప్రిల్ 13(సాక్ష్యం న్యూస్):
గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలిని ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బేస్తగూడెంలో ఆదివారం తాండ్ర రాము అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల గుడుంభా స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దిన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు గుడుంబా మహమ్మరికి బానిసై కుటుంబంలో తగాదాలు పెట్టుకోవద్దని గుడుంబా మహమ్మారిని గ్రామాల నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా విక్రయాలు జరిపిన గుడుంబా బట్టీలు ఏర్పాటుచేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో గుడుంబా నియంత్రించడం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఎవరైనా గుడుంబా విక్రయాలు జరుపుతున్న గుడుంబా బట్టీలు పెట్టిన పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్. సి ఆర్ పి ఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగడ్డ లో ప్రేమలత ఇంటిపై తాటిచెట్టు పడి ఇల్లు ధ్వంసం

### ప్రేమలత కుటుంబానికి అండగా ఉంటాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు

ఏటూరు నాగారం ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్)
వడగళ్ళ అకాల వర్షం వలన ఏటూరునాగారం గ్రామపంచాయతీ తాళ్లగడ్డ లో కేంసర్తి ప్రేమలత ఇంటిపై తాటిచెట్టు పడి ఇల్లు ధ్వంసమై ప్రాణాపాయంతో బయటపడిన కుటుంబం ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు హటహుటిన కాంగ్రెస్ నాయకులతో సందర్శించి వారికి మనో ధైర్యాన్ని చెప్పి వెంటనే



తాసిల్దార్ తో ఫోన్ లో సంభాషించి వారు చాలా పేదవారని, ఒక ఇల్లు తప్ప వేరే ఏమీ లేదని నిత్యం రోజు వారి పని చేసుకుని బ్రతికేవారని మాట్లాడి వారికి ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వెంటనే అందించి వారి ఇల్లు మరమత్తు చేసుకొనే విధంగా చూడాలని కోరినారు.అనంతరం మంత్రి సీతక్క దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి విషయం ను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రాములు, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం అడవుల్లో పులి సంచారం?

ములుగు ప్రతినిధి ఏప్రిల్13( సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లాలో మరో సారి పెద్ద పులి సంచారం కలకలం సృష్టిస్తోంది. మేడారం పరిసర అడవుల్లో పెద్ద పులి పాదముద్రలు గుర్తించారు అటవీ శాఖ అధికారులు. సమాచారం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు పులి అడుగులు గుర్తించారు. పులి పాద ముద్రలు అను సరించి మేడారం, బయ్యక్క పేట, అడవుల్లో పులిజాడ కోసం వెతుకుతున్నారు అటవీశాఖ అధికారులు. మహదేవ్ పూర్ మండలం గొత్తికోయగూడెంలో ఆవును చంపి మేడారం వైపు వచ్చినట్టుగా భావిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అడవిలోకి ఎవరూ ఒంటరి గా వెళ్లకూడదని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. పులి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. గతంలో కూడా ములుగు జిల్లాలోని ములుగు, తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు కనిపించాయి. అప్పట్లో తాడ్వాయి మండలంలోని కామారం అటవీ ప్రాంతంలో ఓ పెద్ద పులి పశువుల మందపై దాడికి ప్రయత్నించింది. ఆ తరువాత మంగపేట మండ లంలో ఓ లేగ దూడపై దాడి చేసి, చంపేసింది. కొద్ది రోజులకు మంగపేట మండలంలోని శ్రీరాంనగర్ గొత్తికోయ గూడెం సమీపం లో మేత కోసం వెళ్లి ఆవుల మందపై కూడా పెద్ద పులి దాడికి దిగింది. ఈ దాడిలో ఓ లేగ దూడ మృత్యు వాత పడింది. పులి కదలికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించ డానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు మరియు సమీప గ్రామాల నివాసితులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. పశువులను మేప దానికి ఒంటరిగా అడవిలోకి వెళ్లవద్దని అటవీ అధికారు లు గ్రామస్తులను హెచ్చరించారు.



# అధిష్టానం మంత్రి పదవి ఇస్తే దానిని బాధ్యతగా భావిస్తా

– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్(సాక్ష్యం):
అదిష్టానం మంత్రి పదవి ఇస్తే దానిని బాధ్యత గా భావిస్తానని, యాదాద్రి జిల్లా అభివృద్ధి కి కృషి చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి









కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి, 12 మంది డైరెక్టర్లు ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గానికి ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా పదవి బాధ్యతలు చేపట్టిన నాయకులు అలంకారం లాగ కాకుండా బాధ్యత గా తమ బాధ్యతను నిర్వహించాలని వారికి సూచించారు.రాజ గోపాల్ రెడ్డి ఏనాడు మంత్రి పదవి కోసం మాట్లాడలేదని మంత్రి పదవి కోసం ఏనాడు కూడా ఆడుక్కోలేదని తెలిపారు.అధిష్టానం ఇస్తా అంటే కూడా రాష్ట్రంలోని కొంతమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు తనకు మంత్రి పదవి ఇవ్వకుండా అడ్డుకట్ట వేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వాలని జానారెడ్డి సూచించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. 25 సంవత్సరాలు జానారెడ్డి మంత్రి పదవి చేయలేదా అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఒకే ఒక కుటుంబానికి ఇద్దరు మంత్రి పదవులు ఎలా ఇస్తారని కొంతమంది సీనియర్లు ప్రశ్నించడం బాధాకరమని, భారత క్రికెట్ టీం లో కూడా ఇద్దరు అన్నదమ్ములకు చోటు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి పార్లమెంటుకి ఇన్చార్జిగా మంత్రికి బాధ్యతలు ఇచ్చారు కానీ భువనగిరి పార్లమెంట్ కు నన్నెందుకు ఇన్చార్జిగా చేశారని అధిష్టానం నాయకులను ప్రశ్నించారు. ఇచ్చిన బాధ్యతను శిరసా వహించి ఎంపీ గా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించానని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం సమర్ధత కలిగిన వారికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ ప్రజా పాలనా అందిస్తున్నారని ,దీనిని ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు,రైతులకు ఎల్లపుడూ అండగా ఉంటుందని తెలిపారు.మునుగోడు నియోజకవర్గం లో కాలువలను పూర్తి చేసి ప్రతి



ఎకరానికి సాగునీరు అందించే బాధ్యత తనదేనని తెలిపారు.సన్న బియ్యం అందించి నిరుపేదలు రెండు పూటల కడుపు నిండా తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మంత్రి పదవికి సమర్థుడైన నాయకుడు కమిటీ రాజగోపాల్ రెడ్డి అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. కచ్చితంగా అధిష్టానం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే నా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి నోచుకుంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే నా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, బాబా షరీఫ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, సంద గళ్ళ సతీష్ గౌడ్, బొడిగ బాలకృష్ణ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి భాస్కర్, చిక్క నరసింహ, అర్థ వెంకటరెడ్డి, బొబ్బిళ్ళ రాజేందర్, చెరుకు లింగస్వామి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర

### వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు: కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 13,( సాక్ష్యం న్యూస్):
పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు .ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో వైద్యులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారనీ తెలిపారు.ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తూ జిల్లాలోని గిరిజన ,పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ముఖ్య మంత్రి ,మంత్రులు ఆదేశాలు మేరకు వైద్యం పై శ్రద్ధ పెట్టి అధికారులు కొత్త మెరుగులు దిద్దుతున్నారు. వివరలోకి వెళ్తే ప్రసూతి వైద్యులు, స్పెషాలిటీ వైద్యుల కొరత వేధిస్తున్న తరుణంలో అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి నియమాకాలు చేపట్టారు. తద్వారా మారుమూల ప్రాంతాలైన ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల, భద్రాచలం వంటి



ఆసుపత్రులలో వివిధ నిష్ణాతులైన వైద్యులు అందుబాటులోకి వచ్చారు. గతంలో నెలకు కేవలం 150 నుండి 200 ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 538 కి చేరినది, ఎక్కడికక్కడ సుఖప్రసవానికి సంబంధించిన ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, స్కానింగ్ వైద్యులు, ఆపరేషన్ కు సంబంధించిన పరికరాలు, ఇతర వసతులు అన్నీ ఆసుపత్రులలో కల్పించారు. గతంలో డయాలసిస్ రోగుల వారి వైద్యం కోసం నెలలు కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఉ ఒడేది. రోగి చనిపోతే తప్ప ఇతరులకు స్లాట్ దొరికే పరిస్థితి ఉండకపోయేది. అలాంటిది నేడు సుమారు 53 మిషన్లతో 248 మంది సేవలు పొందుతూ 170 ఖాళీలు ఉన్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం, చర్ల వంటి మారుమూల ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తో అతి స్వల్ప కాలంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కిడ్నీ రోగుల



పాట్లు తప్పించినట్లు అయింది.చర్ల లాంటి మారుమూల గిరిజన ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అనేది గిరిజనులకు వైద్య సేవలు చేరువ చేయడంలో స్థానిక శాసనసభ్యుల చిత్తశు ద్ధికి నిదర్శనం అన్నారు. ఇల్లందులో మొదలైన ఫిజియోథెరపీ సేవలు .. ఫిజియోథెరపీ చికిత్స కొరకు రోగులు తమ సొంత ఖర్చులతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే వారు, డాక్టర్ ఉన్నప్పటికీ పరికరాలు లేవని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ద్వారా తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు ఆయనతో మాట్లాడి జిల్లా స్థాయి నిధులు రూ .రెండున్నర లక్షలతో ఫిజియోథెరపీ పరికరాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. తద్వారా రోజుకు 15 మంది రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారనీ తెలిపారు. విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ తీరిన మందుల కొరత .. విష జ్వరాలు జిల్లాలో విపరీతంగా విజృంభిస్తున్న వేళ జిల్లా ఆయన, జిల్లా మంత్రుల సమన్వయంతో మందులు ,రక్త పరీక్షల కొరకు కావలసిన రీ-ఏజెంట్స్



కొరకు సుమారురూ .90 లక్షలు మంజూరుచేసి మందుల కొరత తీర్చారు. తద్వారా రోగులపై ఆర్థిక భారం పడకుండా చేశారన్నారు. మొదలవ్వనున్న కొత్త ఆసుపత్రి భవంతులు .. ఇల్లందులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఇటీవలే రెవేన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారని జ త్వరలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్ ,చర్ల ఆసుపత్రుల భవంతుల శంకుస్థాపనలు జరగనున్నాయన్నారు. వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు .. జిల్లాలో ఎండలు మండిపోతున్న వేళ రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఆసుపత్రిలో త్రాగునీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ఫ్రీజ్ లు, కారిడార్లలో సరిపడా ఫ్యాన్లు, వార్డులలో కూలర్లు,ఆపరేషన్ వార్డులో ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఏర్పాటు చేయడం పి డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్ ఆస్పత్రి సిబ్బందిని అభినందించారు. ఎప్పటికప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తున్న జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు, వివిధ ఆస్పత్రి సూపెరింటెండెంట్,అంకిత భావంతో మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సిబ్బంది మరింత బాధ్యతలతో సేవలు కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు , పాల్గొన్నారు.

## శ్రీశైలం ఘాట్‌రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్

### 6 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

నాగర్ కర్నూల్ జిల్లా శ్రీశైలం ఘాట్‌రోడ్డుపై భారీగా వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఘాట్‌రోడ్డుపై ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.
అమ్రాబాద్ మండలం మన్ననూర్ చెక్‌పోస్ట్ నుంచి సిద్ధాపూర్ వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరుస సెలవుల దృష్ట్యా వేలాదిగా శ్రీశైలం, సలేశ్వరం భక్తులు వెళుతున్నారు. సలేశ్వరం వెళ్లే వాహనాదారుల నుంచి అటవీశాఖ టోల్ వసూలు చేస్తోంది. టోల్ రుసుముల వసూళ్లతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి.
వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హనుమాన్ జయంతి దృష్ట్యా మద్దిమడుగు ఆలయానికి కూడా భక్తుల తాకిడి పెరిగింది.








## సర్ధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సాక్ష్యం(మెదక్ ప్రతినిదిఏప్రిల్ 13):
మెదక్ జిల్లా హవెలి ఘన్పూర్ మండలం లోని సర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం





వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. ఆదివారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని సర్ధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత వైద్యాధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని , రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, లేబర్ రూమ్ లో సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 13,( సాక్ష్యం న్యూస్ )

విద్యార్థులను అత్యున్నత స్థాయిలో చూడటానికి వేసే తొలి అడుగు పాఠశాలే అని, ఏ విద్యార్థి నైనా ఉన్నత శిఖరాలకు వెళ్లే విధంగా ప్రోత్సహించే గురువులు ఉన్నంతకాలం వారు అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారని



ఎక్సలెంట్ పాఠశాల చైర్మన్ యూసఫ్ షరీఫ్ అన్నారు. ఆదివారం మణుగూరు ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పైలెట్ కాలనీ బ్రాంచ్ 2003 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం వెన్నెల జలపాతం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగడం చూసి వారు భవిష్య తరాలకు ఆదర్శంగా నిలవాలని, ప్రతి ఒక్క విద్యార్థికి మార్గదర్శకం కావాలని కోరారు. అనంతరం విద్యార్థులు వారు పనిచేసే రంగాల గురించి వివరించి వారి భవిష్యత్ తరాలకు బాటలు వేసిన గురువులను వారు ప్రోత్సహించిన తీరును గుర్తు చేసుకున్నారు. విద్యాభ్యాసం చేసే రోజులలో వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం గురువుకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి ఖాదర్, యాకూబ్, భాను , ఖాన్, లెనిన్, సురేష్, రామారావు , విద్యార్థిని ,విద్యార్థులు , తదితరులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం జాఫర్గడ్ మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్టపురి సదయ్యగౌడ్ గారి తమ్ముడు కుమారుడు అఖిల్ గౌడ్-సిగ్నేశ్వరి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్



నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర గారి కుమారుడు యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ .ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక.జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాడపాక రాజ్ కుమార్ చిల్పూరు మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ మణి. ప్రతిష్. తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బార్ అసోసియేషన్ ఈసీమెంబర్ రాజుకు ఘన సన్మానం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఈ సీ మెంబర్ గా అత్యధిక ఓట్లతో గెలుపొందిన చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది మర్రి రాజును ఆదివారం మండల కేంద్రంలో ఎస్ ఎస్ సి 1995-96 బ్యాచ్ కి చెందిన తోటి మిత్రులు పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు.



రానున్న రోజుల్లో రాజు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి 1995-96 బ్యాచ్ మిత్రులు కుండే కుమారస్వామి , దొంతి మంజుల ,పిట్టల కుమారస్వామి, ముదురు రమేష్ , కలకోటి వీరభద్రయ్య , గోపు భూపాల్ రెడ్డి , బొంత రవీందర్ , కేశబోయిన నరసింహరాములు ,ఉప్పుల వీరస్వామి దొంతి సంతోష్ వరంగంటి సంతోష్ చెవ్వ రాజేంద్రప్రసాద్ ,కుసుమ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

శేరిలింగంపల్లి సాక్ష్యం : సంఘం నూతన కార్యాలయాన్ని ఆదివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధిబీసీ యువగళం అధ్యక్షులు నీరుడి కిరణ్ కుమార్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సగర సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ అందజేస్తామన్నారు. భవిష్యత్తులో సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం సగర సంఘం ప్రతినిధులు వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సంఘం అధ్యక్షుడు బాలరాజ్ సగర, ఉపాధ్యక్షుడు డిండి పరంధాములు సగర, రాము సగర, నవీన్, శాంతం, సాయి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ చరిత్రను తగ్గించేందుకు కాంగ్రెస్ అనేక కుట్రలు చేసింది

### అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ

## అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన మంత్రి బండి సంజయ్

కరీంనగర్ (సాక్ష్యం న్యూస్ ) :

అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన భారత అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణికి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని విమర్శించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అదివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు. అంబేద్కర్ చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్వయంగా బైక్ నడుపుతూ అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్ , కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , గీతాభవన్ , సర్క్యూట్ గెస్ట్ హౌజ్ మీదుగా కోర్టు చౌరస్తాకు చేరుకున్నారు.

అనంతరం అక్కడ బీజేపీ నాయకులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచి నీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్ జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే. మనలోని అజ్ఞానాన్ని పారదోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ . అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటివేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మేధావి. భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి. అణగారినవర్గాల ఆత్మగౌరవ పతాకం అంబేద్కర్. అతిపేద దళిత కుటుంబంలో పుట్టి తిండి కోసం అనేక తిప్పలు పడ్డ వ్యక్తి. ఎంత ఆకలి వేసినా ఒక్క పూటే భోజనం తింటూ చదువుకున్న మహనీయుడు.స్కూల్లో చదవనీయకుండా వెలివేసినా చదువును ఆపలేదు. ఉన్నత చదువు కోసం 10 ఏళ్ల జీవితాన్నే బరోడా మహారాజు దగ్గర ఫణంగా పెట్టిన గొప్ప నాయకుడు. శ్యామాప్రసాద్ ముఖర్జీ , పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్. దేశ విభజనను, జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని వ్యతిరేకించారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే... భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసింది. దళితుడైన



రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్మకు రాష్ట్రపతి పదవితో గౌరవించింది. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించింది. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధత కల్పించింది. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోంది. బీజేపీ కృషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చింది. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33 శాతం రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే నన్నారు. కానీ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించింది.

1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయ శాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్ ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ దే. అంతేగాకుండా అంబేద్కర్ను చరిత్రను తగ్గించే కుట్ర చేసింది. భారతరత్న ఇవ్వకుండా అవమానించింది. అంబేద్కర్ను ఓడించినోళ్లకు పద్మభూషణ్ ఇచ్చింది. ఆఖరికి అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబయికి తరలిస్తే విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా అంబేద్కర్ భార్యకు రశీదు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ దేనని మండిపడ్డారు.

## బ్రిటిష్ నియంతృత్వాన్ని మరిపిస్తున్న మోడీ పాలన

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బ్రిటిషు పాలకుల పాలనను మైమరిపిస్తుందని జనరల్ డయ్యర్ తరహాలో నియంత్రత్వాన్ని



ప్రదర్శిస్తుందని భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపులో భాగంగా ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జలియన్వాలాబాగ్ అమరవీరులను స్మరించుకుంటూ స్మారక స్తూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మరియు దేశ స్వాతంత్రోద్యమ కార్యకర్తలు సైఫుద్దీన్ స్విచ్లు , సత్యపాల్ అరెస్టును నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ లోని అమృత్ సర్ లో జలియన్వాలాబాగ్ పార్కులో పంజాబు ప్రజల నూతన సంవత్సరం సందర్భంగా అంటే బైషాఖి ఉత్సవాల సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ డయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి చెందిన గుర్కా మరియు సిక్కు పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టుముట్టిన డయ్యర్ సైన్యం నిరాయుదులైన ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండు సామాగ్రి పూర్తి అయ్యేంతవరకు కాల్పులు జరిపించాడన్నారు. పార్క్ లో ఉన్న బావిలో ఆత్మరక్షణకు ప్రజలు దూకి మరియు కాల్పుల్లో వందలాది మంది ప్రజలు మరణించినట్లు దాదాపు 1200 మందికి పైగా గాయపడ్డారని వారి పోరాట స్ఫూర్తి ఎంతో చిరస్మరణీయమన్నారు. అలాంటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి బిజెపి మోడీ పాలకులు అనుసరిస్తున్న ఫాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశభక్తియుత కార్పోరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణకై స్వేచ్ఛ సమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. మత విశ్వాసాలు ఆచారాలు ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేసి ప్రజల అవసరాలను విస్మరించే మోడీ ప్రభుత్వానికి తగిన విధమైన ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని కోరారు. పాలకుల వినాశనకర విధానాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర నాయకులు ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య శ్రీనివాస్ నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని కించపరిస్తే సహించేది లేదు

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్:

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా ఆదివారం రోజున నర్మేట మండలంలోని ఉమ్మడి మచ్చుపహడ్ గ్రామంలో జరిగిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వం బిజెపి, రాజ్యాంగపై చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మాట్లాడిన ఇన్చార్జి మోటె శ్రీనివాస్ గారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి గారు. సభఅధ్యక్షుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు జడల రమేష్ గౌడ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబిసి సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భుక్య జయరాం నాయక్, కిషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్షరాములు యాదవ్,మండల సలహాదారులు వంగభూపాలురెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి బాలచందర్ గౌడ్, మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ బుర్రరాజు గౌడ్ యూత్ కాంగ్రేస్ మండల




అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా కార్యదర్శి పరిధుల లింగరాజు గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల ప్రశాంత్, ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు నూనవత్ రాజుకుమర్ నాయక్,యూత్ కాంగ్రేస్ మండల ఉపాధ్యక్షుడు గొట్టే రాజశేఖర్ ముదిరాజ్, ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు నాగపూరి బాలరాజు గౌడ్ కొలపూరి కూమార్,ఇనుగాల రాజిరెడ్డిమనస, కాసు విజయ చంద్రయ్య, చింతకింది ప్రవిన్,భుక్య శంకర్ నాయక్, అజ్మీరా దేవసింగ్,భుక్య లాలు, మహిళా అధ్యక్షురాలు కొంపెల్లి భవాని రాజు,భుక్య నవిన్, భుక్య పవణ్ నాయక్,వస్పరిఎల్లయ్య, గొల్లపల్లి నిఖిల్ గౌడ్, కొంపెల్లి దయాకర్, గొల్లపల్లికొమురేల్లి, కొంపెల్లి సుమన్,బానోత్ బిచ్చు,వంగాల గోవర్ధన్,.. మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోని విజవంతం చేయడం జరిగింది.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

జనగాం జిల్లా బ్యూరో. సాక్ష్యంన్యూస్:

జనగామ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ పత్తి యార్డ్ లో ఉన్న చిటకోడూర్ ఐకెపి సెంటర్ ఆదివారం సాయంత్రం మార్కెట్ యార్డులో గల ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అదేవిధంగా రైతులతో మాట్లాడి తడిసిన ధాన్యానికి తగు పరిష్కార మార్గం చూపించేలా జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ గారితో మాట్లాడడం జరిగింది,రైతులకు కచ్చితంగా నష్టపరిహారము ఇప్పిస్తానని ఎల్లవేళలా అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది.



## బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

ఖానాపురం ఏప్రిల్ 13 (సాక్ష్యం న్యూస్ ) :

బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకునే శుభ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఎల్కతుర్తి వేదికగా జరిగే పార్టీ రజతోత్సవ మహాసభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ ఎస్ ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయడానికై ఖానాపురం మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనని అన్నారు.నాటి టిఆర్ఎస్ నుండి నేటి బిఆర్ఎస్ వరకు పార్టీ ప్రజల ఆశయాల కోసమే పనిచేస్తుందని అన్నారు-



బిఆర్ఎస్ పాలనలో నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నిలబెట్టారని, ప్రజానీకానికి మల్లొకసారి తెలియజేయాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుగా మనందరిపై ఉందని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే ఎక్కడికక్కడ నిర్బంధాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ప్రశ్నిస్తే కేసులో పాలు చేస్తూ రాక్షస ఆనందం పొందుతుందని దీన్ని ప్రజా చైతన్యంతో తిప్పి కొట్టాలని అన్నారు. కెసిఆర్ పాలనలో సంక్షేమంతో తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణ యుగం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో దివాలా రాష్ట్రంగా చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హయాంలో అభివృద్ధికి అడ్రస్ గా నిలిస్తే నేడు కాంగ్రెస్ అధికార పార్టీ ఎమ్మెల్యే పాలనలో మన ప్రాంతంలో అభివృద్ధి అదోగతిపాలైందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గ్రామలు, తండాల నుండి వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ఇన్చార్జిలు షేక్ మస్తాన్ ,వల్లెపు శ్రీనివాస్ , తోట రవి మేకల కుమారస్వామి , తేజావత్ బాలు నాయక్ ,బానోత్ వీరూ , అంగోతు మోతిలాల్ ,సొసైటీ డైరెక్టర్ అబోతు అశోక్ ,మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య పార్టీ నాయకులు కోరే సుధాకర్ , నాగుల్ మీరా, యాకయ్య , సిద్ధి సత్యనారాయణ, వెన్ను సమ్మయ్య , పెరుమాండ్ల సత్యం, ఎర్రనాగుల మంగ్య, పోతురాజు కరుణాకర్, జినకల అశోక్ , వెంకన్న , కోడిమాల సురేష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీజెపీ మండల కమిటీ అద్వర్యంలో "గావ్ చలో - బస్తీ చలో " కార్యక్రమం

ఖానాపురం ఏప్రిల్ 13 ( సాక్ష్యం న్యూస్ ) :

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ఆదేశాలతో జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచనలతో వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ అద్వర్యంలో "గావ్ చలో - బస్తీ చలో" కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ వారి పేట రామాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్ మాట్లాడుతూ గత 45 ఏళ్ళ ప్రయాణంలో కార్యకర్తల



త్యాగం శ్రమ సేవ భావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొందన్నారు. ఈ ప్రయాణంలో ఆరు సంవత్సరాలు అటల్ బీహార్ వాజ్పేయి నేతృత్వంలో ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుందన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు. రాష్ట్ర రైతంగానికి అవసరమైన ఎరువులు , విత్తనాలు , యంత్రికరణ , మద్దతు ధర , కిసాన్ సమ్మన్ నిధి సాయం , బీమా, రుణాలు , అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత మోడీ నాయకత్వంలో బీజెపీదేనన్నారు. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వేచించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు , బీజెవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ , నాల్లపురం పాపయ్య , మండల నాయకులు బానోతు అనిల్ నాయక్ , కలకోటి సహదేవ్ గోంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో ముంబై విజయం

ఓటమి ఎరుగకుండా అద్భుత విజయాలతో అగ్రస్థానంలో దూసుకెళ్తున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు తొలి ఎదురుదెబ్బ తగిలింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అద్భుతమే చేసింది. ఫుల్ జోష్‌లో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు తొలి ఓటమిని రుచిచూపించింది. అత్యంత ఉత్కంఠగా కొనసాగిన మ్యాచ్‌లో ఢిల్లీ పోరాడి ఓటమి చెందగా.. ముంబై ఇండియన్స్ ఖాతాలో రెండో విజయాన్ని వేసుకుంది. 12 పరుగుల తేడాతో కీలక విజయాన్ని ముంబై ఇండియన్స్ అందుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (18) బ్యాట్ నుంచి ఆశించిన పరుగులు రాకపోగా రియాన్ రికల్టన్ (41), సూర్యకుమార్ యాదవ్ (50) అద్భుత భాగస్వామ్యం నెలకొల్పి జట్టును భారీ స్కోర్ అందించారు. అనంతరం బరిలో దిగిన తిలక్ వర్మ సంచలన ఇన్నింగ్స్ చేశాడు. 33 బంతుల్లో 59 పరుగులు చేయగా వాటిలో 6 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. హార్దిక్ పాండ్యా రెండు పరుగులకే ఔటవగా.. నమన్ ధీర్ 38 పరుగులతో సత్తా చాటాడు. గెలుపు జోష్‌లో ఉన్న ఢిల్లీ బౌలర్లు పర్వాలేదనిపించారు. విప్రజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ తలా రెండు వికెట్ల చొప్పున తీయగా.. ముకేశ్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు. సమష్టి కృషి చేసి సంచలన విజయాలు అందుకుంటున్న ఢిల్లీ క్యాపిటల్స్ లక్ష్య చేధన చేయలేక సాగిలపడింది. 6 బంతులు మిగిలి ఉండగానే 193 పరుగులతో ఢిల్లీ చాప చుట్టేసింది. జేక్ ఫ్రేజర్ మెక్‌గార్క్ గోల్డెన్ డకౌట్ కాగా.. మిగతా బ్యాటర్ల సహాయంతో కరుణ్ నాయర్ 89 పరుగులతో చేసిన వీరోచిత పోరాటాన్ని తర్వాతి బ్యాటర్లు నిలబెట్టలేకపోయారు. 40 బంతుల్లో 89 కొట్టిన కరుణ్ నాయర్ 12 ఫోర్లు, 5 సిక్స్‌లతో చెలరేగి ఆడాడు. తర్వాత వచ్చిన బ్యాటర్లు వచ్చినట్టే వచ్చి మైదానం వీడారు. అశుతోష్ శర్మ (17★), విప్రజ్ నిగమ్ (14) విజయం కోసం కొంత పోరాడారు. కెప్టెన్ అక్షర్ పటేల్ (9)తో సహా మిగతా బ్యాటర్లు పట్టుమని ఇరవై పరుగులు కూడా చేయలేకపోయారు.

వరుస ఓటముల నుంచి తేరుకుని ఒక విజయం కోసం ఉవ్విళ్లూరుతున్న ముంబై జట్టుకు బౌలర్లు భారీ విజయాన్ని అందించారు. ఒక్కో బౌలర్ విరుచుకుపడి మోస్ట్ ఫేవరేట్ ఢిల్లీ క్యాపిటల్స్‌పై ముప్పేట దాడి చేశారు. ఫలితంగా ఒక ఓవర్ మిగిలిండగానే 193 పరుగులు చేసింది. మోహిత్ శర్మ కూడా గోల్డెన్ డకౌట్ అయ్యాడు.



# ఆర్సీబీ స్టన్నింగ్ విక్టరీ..

## రాజస్థాన్ పై 9 వికెట్లతో గెలుపు

ఆర్సీబీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. వరుసగా నాలుగో అవే మ్యాచ్ ను గెలుపొందింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ లో 9 వికెట్లతో గెలుపొందింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 173 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ (47 బంతుల్లో 75, 10 ఫోర్లు, 2 సిక్సర్లు)తో ఫామ్ ను దొరకబ ుచ్చుకుని, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో క్రునాల్ పాండ్యా పొదుపుగా బౌలింగ్ చేసి, ఒక వికెట్ తీశాడు. అనంతరం ఛేజింగ్ ను ఆర్సీబీ సునాయసంగా పూర్తి చేసింది. 17.3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 175 పరుగులు చేసింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 62 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు ) ఈ ఫార్మాట్లో వందో ఫిఫ్టీని పూర్తి చేశాడు. బౌలర్లలో కుమార్ కార్తికేయకు ఏకైక వికెట్ దక్కింది. బ్యాటింగ్ కు కాస్త కష్టంగా ఉన్న పిచ్ పై యశస్వి తన పట్టును చూపించాడు. ఆరంభంలో కాస్త ఆచి తూచి ఆడిన ఈ ఓపెనర్ తర్వాత తన జోరు చూపించాడు. కెప్టెన్ సంజూ శాంసన్ (15) త్వరగానే విఫలమైనా, జైస్వాల్ మాత్రం జోరు తగ్గించలేదు. అడపాదడపా బౌండరీలు బాది 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుని, స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో ఔటయ్యాడు. ఆ తర్వాత రియాన్ పరాగ్ (30), ధృవ్ జురెల్ (35) ఫర్వాలేదనిపించారు. యశస్వి మినహా మిగతా బ్యాటర్లు వేగంగా ఆడలేక పోయారు. ఇక బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్, జోష్ హేజిల్ వుడ్ లకు తలో వికెట్ దక్కింది. ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన ఆర్సీబీకి ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 65, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) సూపర్ ఆరంభాన్ని చ్చాడు. ఐదు ఫోర్లు, ఆరు సిక్సర్లతో చెలరేగడంతో పవర్ ప్లేలోనే 65 పరుగులు వచ్చాయి. ఆ తర్వాత కూడా రాయల్స్ బౌలర్లను చితకబాది, కేవలం 28 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత 92 పరుగుల వద్ద తను ఔటయ్యాడు. ఈ దశలో కోహ్లీ-దేవదత్ పడిక్కల్ (40 నాటౌట్) జంట ఆర్సీబీని విజయతీరాలకు చేర్చారు. రెండో వికెట్ కు 83 పరుగులు చేశాడు. ఈక్రమంలో కోహ్లీ 39 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుని, ఈ ఫార్మాట్లో వందో అర్ధ సెంచరీని నమోదు చేశాడు. ఓవరాల్ గా ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. డేవిడ్ వార్నర్ 108 ఫిఫ్టీలతో తొలి స్థానంలో ఉన్నాడు. ఆర్సీబీ.. ఈ సీజన్లో నాలుగు అవే మ్యాచ్ లను గెలవడం విశేషం. ఈ విజయంతో 8 పాయింట్లతో టాప్-3కి చేరుకుంది.



# విరాట్ అరుదైన ఘనత..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టీ20ల్లో 100 హాఫ్ సెంచరీలు సాధించిన భారత తొలి బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఆదివారం రాజస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ ఈ మైలురాయి అందుకున్నాడు. 174 పరుగుల ఛేదనలో దిగిన ఆర్సీబీ 17.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకుంది. ఈ క్రమంలోనే అర్ధ శతకం పూర్తి చేసిన విరాట్ అరుదైన ఘతన తన ఖాతాలో వేసుకున్నాడు.

టీ20ల్లో ఇప్పటివరకు 405 మ్యాచ్‌లు ఆడిన విరాట్ 100 అర్ధ శతకాలు పూర్తి చేశాడు. ఓవరాల్‌గా ఈ లిస్ట్‌లో కోహ్లీ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ డేవిడ్ వార్నర్ 108 హాఫ్ సెంచరీలతో అగ్ర స్థానంలో ఉన్నాడు. ఇక విరాట్ తర్వాత టీమ్ఇండియా నుంచి టాప్ 10లో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ మాత్రమే ఉన్నాడు. ప్రస్తుతం 78 అర్ధ శతకాలతో హిట్ మ్యాన్ ఈ లిస్ట్‌లో 9వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా, విరాట్‌కు ఐపీఎల్‌లో ఇది 58వ హాఫ్ సెంచరీ. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో కెరీర్‌లో విరాట్ 258 మ్యాచ్‌ల్లో 8240 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో 8 సెంచరీలు ఉన్నాయి. అంటే ఓవరాల్‌గా 50+ స్కోర్ నమోదు చేయడం విరాట్‌కు ఇది 66వసారి.



# గ్రౌండ్‌లోకి దిగితే తెలుస్తుంది!

## కామెంటేటర్లపై శార్దూల్ ఆగ్రహం

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పేస్ బౌలర్ శార్దూల్ ఠాకూర్ ఐపీఎల్ కామెంటేటర్లపై తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. విమర్శలు చేసేవాళ్లు ముందుగా తమ గణాంకాలు ఒక్కసారి చూసుకొని మాట్లాడాలని అన్నాడు. ఈ మధ్య కామెంటేటర్లు బౌలర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారని శార్దూల్ అభిప్రాయపడ్డాడు. శనివారం లఖ్‌నవూ– గుజరాత్ మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతడు ఈ వ్యాఖ్యలు చేశాడు.

'ఈ సీజన్‌లో మేం బౌలింగ్‌లో బాగానే రాణిస్తున్నాం. కానీ, కామెంటరీ బాక్స్‌లో కూర్చున్న వాళ్ల మాత్రం బౌలర్లను టార్గెట్ చేస్తున్నారు. మా పట్ల కఠినంగా ఉంటున్నారు. ఈ రోజుల్లో టీ20 క్రికెట్‌లో 200 స్కోర్ సాధించడం సాధారణ విషయం అయ్యిందని గుర్తించాలి. స్టూడియోలో కూర్చొని ఇతరుల బౌలింగ్‌ను విమర్శించడం చాలా ఈజీనే. కానీ, గ్రౌండ్‌లో పరిస్థితుల గురించి వాళ్లకేం తెలీదు. ఎవరినైనా విమర్శించే ముందు ఓసారి తమతమ గణాంకాలు చూసుకొని మాట్లాడితే బెటర్' అని శార్దూల్ పేర్కొన్నాడు.ఈ సీజన్‌లో శార్దూల్ అనూహ్యంగా చోటు దక్కించుకున్నాడు. మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా మిలిగిపోయిన శార్దూల్, టోర్నీ ప్రారంభానికి ముందు మొహ్సిన్ స్థానంలో ఎంపికయ్యాడు. అలా వచ్చిన శార్దూల్ ప్రస్తుత సీజన్‌లో తన బౌలింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఈ క్రమంలోనే టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన లిస్ట్‌లో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ 34 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే శార్దూల్ అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న 18వ భారత బౌలర్‌గా, ఓవరాల్‌గా 103వ ప్లేయర్‌గా నిలిచాడు. కాగా ఈ లిస్ట్‌లో స్వింగ్ కింగ్ భువనేశ్వర్ కుమార్ అగ్రస్థానం (315 వికెట్లు)లో ఉండగా, జస్ప్రీత్ బుమ్రా రెండో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. స్పిన్నర్లలో యుజ్వేంద్ర చాహల్ 365 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు.



# విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ రికార్డుల జాతర..

ఎట్టకేలకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫామ్ లోకి వచ్చింది. ట్రావిషేక్ జోడీ చెలరేగడంతో పంజాబ్ కింగ్స్ తో శనివారం ఉప్పల్ మైదానం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఎనిమిది వికెట్లతో సన్ రైజర్స్ గెలుపొందింది. 246 పరుగుల టార్గెట్ ను మరో 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ (55 బంతుల్లో 141, 14 ఫోర్లు, 10 సిక్సర్లు)తో విశ్వరూపం చూపించాడు. దీంతో నాలుగు వరుస పరాజయాల తర్వాత సన్ మొదటి గెలుపు అందుకుంది. అలాగే సొంతగడ్డపై ఈ సీజన్ లో రెండో విజయాన్ని నమోదు చేసింది. ఇక ఈ మ్యాచ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా అభిషేక్ కొన్ని రికార్డులను కొల్లగొట్టాడు. ఛేజింగ్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా రికార్డులకెక్కాడు.

ఎగతంలో ఈ రికార్డు మార్కస్ స్టొయినిస్ (లక్నో సూపర్ జెయింట్స్– 124 పరుగులు) పేరిట ఉండేది. గతేడాది చెన్నై సూపర్ కింగ్స్ ఈ ఇన్నింగ్స్ ను నమోదు చేశాడు. అభిషేక్ తాజా ఇన్నింగ్స్ తో ఈ రికార్డు తెరమరుగైంది. 18 ఏళ్లుగా ఈ టోర్నీ జరుగుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క ఇండియన్ బ్యాటర్ కనీసం 133 పరుగుల మార్కును కూడా దాటలేదు. గతంలో కేఎల్ రాహుల్ (132 నాటౌట్) పేరిట అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఇండియన్ క్రికెటర్ అనే రికార్డు ఉండేది. 2020లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతూ, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై ఈ రికార్డు నమోదు చేశాడు. అభిషేక్ తాజా ఇన్నింగ్స్ తో ఈ రికార్డు శర్మ ఖాతాలోకే చేరింది. ఇక ఈ టోర్నీలో మూడో అత్యుత్తమ వ్యక్తిగత స్కోరుగా కూడా ఈ ఇన్నింగ్స్ రికార్డుల కెక్కింది. క్రిస్ గేల్ (175, ఆర్సీబీ, 2013), బ్రెండన్ మెకల్లమ్ (158 నాటౌట్, 2008) తర్వాత అభిషేక్ నిలిచాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే దెబ్బతిన్న పులుల్లా సన్ రైజర్స్ బ్యాటర్లు రెచ్చిపోయారు. 246 పరుగుల టార్గెట్ ను సునాయసంగా ఉఫ్ అని ఊదేశారు. అభిషేక్ కు తోడు, మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (66) రెచ్చిపోయారు. టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 245 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్ (36 బంతుల్లో 82, 6 ఫోర్లు, 6 సిక్సర్లు) తో ఆకట్టుకున్నాడు. హర్షల్ పటేల్ (4/42) తో సత్తా చాటాడు. అనంతరం ఛేజింగ్ ను సునామీ రేంజ్ లో సన్ రైజర్స్ స్టార్ట్ చేసింది. ఓవరాల్ గా 18.3 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగులు చేసి, 8 వికెట్లతో గెలుపొందింది . ఓపెనర్ అభిషేక్ శర్మ సూపర్ సెంచరీ తో రెచ్చిపోయాడు. ఇక మెగాటోర్నీలో తాజా ఛేజింగ్ రెండో హయ్యెస్ట్ కావడం విశేషం. గతేడాది కోల్ కతా నైట్ రైడర్స్ పై 262 పరుగుల టార్గెట్ ను పంజాబ్ కింగ్స్ ఛేదించింది. ఆ తర్వాత స్థానంలో తాజా మ్యాచ్ ద్వారా సన్ రైజర్స్ నిలిచింది.



# పీసీబీకి తలనొప్పిలా పీఎస్ఎల్

పాకిస్తాన్ సూపర్ లీగ్ 10వ సీజన్ ప్రారంభమైంది. రెండు రోజుల్లో 3 మ్యాచ్‌లు జరిగాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన టీ20 లీగ్ IPLతో పాటు ఈ టోర్నమెంట్ నిర్వహించడం పీఎస్ఎల్ (PSL) చరిత్రలో ఇదే మొదటిసారి. మరోసారి రెండు లీగ్‌ల మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. ఇది కేవలం మ్యాచ్‌లు లేదా లేదా లీగ్‌లో వెచ్చస్తోన్న డబ్బుల గురించి మాత్రమే కాదు.. పీఎస్ఎల్ కూడా ఐపీఎల్‌తో పోటీ పడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. అయితే, తాజాగా కరాచీలో జరిగి ఓ మ్యాచ్‌లో వింత అనుభవం ఎదురైంది. దీంతో నెటిజన్లు అంతా ఏకిపారేస్తున్నారు.పీఎస్ఎల్ 10వ సీజన్



ఏప్రిల్ 11 శుక్రవారం నుంచి రావల్పిండిలో ప్రారంభమైంది. శనివారం, లీగ్ మూడవ మ్యాచ్ కరాచీ కింగ్స్ వర్సెస్ ముల్తాన్ సుల్తాన్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ కరాచీలోని నేషనల్ స్టేడియంలో జరిగింది. రెండు జట్ల నుంచి పరుగుల వర్షం కురిసింది. 450 కంటే ఎక్కువ పరుగులు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్ చూడటానికి స్టేడియంలో కేవలం 5000 మంది అభిమానులు మాత్రమే ఉన్నారు. ఇది PSL ప్రజాదరణను ప్రభావితం చేసింది. మహ్మద్ రిజ్వాన్, డేవిడ్ వార్నర్, హసన్ అలీ, టిమ్ సీఫెర్ట్, జేమ్స్ విన్స్ వంటి అనేక మంది పాకిస్తానీ, అంతర్జాతీయ స్టార్లు ఉన్నప్పటికీ, చాలా తక్కువ మంది ప్రేక్షకులు మ్యాచ్ చూడటానికి వచ్చారు. అక్కడ మ్యాచ్ పరిస్థితి ఎలా ఉందంటే, ఈ మ్యాచ్ కోసం స్టేడియం లోపల, చుట్టుపక్కల ప్రేక్షకుల కంటే ఎక్కువ మంది భద్రతా సిబ్బంది కనిపించడం గమనార్హం.

ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ ఈ సత్యాన్ని ప్రపంచం ముందు ఉంచి, మ్యాచ్‌కు కేవలం 5 వేల మంది ప్రేక్షకులు మాత్రమే చేరుకున్నారని, ఈ మ్యాచ్ కోసం 6700 మంది భద్రతా సిబ్బందిని నియమించారని తెలిపాడు. పీఎస్ఎల్ మ్యాచ్‌లకు ప్రేక్షకుల కొరత ఏర్పడటం ఇదే మొదటిసారి కాదు. ముఖ్యంగా కరాచీలో, గత కొన్ని సీజన్లలో అభిమానుల కొరత గురించి నిరంతరం ఫిర్యాదులు వస్తున్నాయి. నిర్వాహకులు కూడా దీని గురించి నిరాశ చెందినట్లు కనిపిస్తోంది. కేవలం PSLలోనే కాదు, అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా, గత కొన్ని సంవత్సరాలుగా అభిమానులు స్టేడియానికి చేరుకోని పరిస్థితులు కనిపిస్తున్నాయి. సీజన్ ముందుకు సాగుతున్న కొద్దీ ఈ పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇది ఈ టోర్నమెంట్, పాకిస్తాన్ క్రికెట్‌కు ఆందోళన కలిగించే విషయంగా మారుతుంది.



సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
సోమవారం, 14 ఏప్రిల్ 2025






## సినిమాని కళ్యాణ్ రామ్ చాలా అద్భుతంగా ప్రేమిస్తారు

ఆర్ డైరెక్టర్ బ్రహ్మ కదలి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కళ్యాణ్ రామ్ గారితో మొదటిసారి వర్క్ చేయడం. ఆయన సినిమాని చాలా అద్భుతంగా ప్రేమిస్తారు అలాంటి నటులతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ ప్రదీప్ ప్రతి సీను చాలా అద్భుతంగా తీశాడు. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మా నిర్మాతలు సినిమాని చాలా గొప్పగా నిర్మించి మీ ముందుకు తీసుకురాబోతున్నారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది'అన్నారు

రైటర్ శ్రీకాంత్ విస్సా మాట్లాడుతూ.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు. మాలో స్ఫూర్తిని నింపి మా మమ్మల్ని నడిపించిన కళ్యాణ్ రామ్ గారికి ధన్యవాదాలు. ఈ సినిమా కథ చెప్పగానే తప్పకుండా బ్లాక్ బస్టర్ అవుతుందని మాకు నమ్మకం ఇచ్చిన విజయశాంతి గారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్. ప్రదీప్ గారు అద్భుతంగా ఈ సినిమాను తీశారు. మా ప్రొడ్యూసర్స్ చాలా గ్రాండ్ గా సినిమాని నిర్మించారు. నందమూరి ఫాన్స్ కి థాంక్యూ. మళ్లీ సక్సెస్ మీట్ లో కలుద్దాం'అన్నారు. ఈ ఈవెంట్ లో చిత్ర యూనిట్ అంతా పాల్గొన్నారు.



## విజయ్ సేతుపతి సరసన రాధికా ఆప్టే!

Radhika Apte

తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి, డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఓ మూవీ రాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇటీవలే మూవీ టీం ప్రకటించింది. తాజాగా.. ఈ సినిమాపై మరో క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ రాధికా ఆప్టేను సైతం తీసుకోబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఓ ముఖ్య పాత్రలో ఆమె నటించనున్నట్లు తెలుస్తోంది. రాధికా ఆప్టే రోల్ చాలా డిఫరెంట్‌గా ఉండనుందని సమాచారం. ఈ మూవీలో పాత్రలన్నీ చాలా వేరియేషన్స్‌తో సాగుతాయని సినీ వర్గాల టాక్. దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ 'పూరీ కనెక్ట్స్' అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. పూరీ జగన్నాథ్ మూవీ అంటేనే మాస్ ఆడియన్స్‌కు ఓ స్పెషల్ క్రేజ్. 'ఇస్మార్ట్ శంకర్' తర్వాత ఆయన ఖాతాలో సరైన హిట్ పడకపోవడంతో ఈసారైనా భారీ హిట్ కొట్టాలని అంతా భావిస్తున్నారు. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతితో పూరీ మూవీ ప్రకటన రాగానే భారీ హైప్ నెలకొంది. ఎన్నడూ లేని విధంగా ఓ డిఫరెంట్ జానర్‌లో మూవీ రాబోతోందని తెలుస్తోంది. నిజానికి 'ఉప్పెన' తర్వాత విజయ్ సేతుపతి ఏ సినిమా చేయలేదు.టాలీవుడ్ డైరెక్టర్స్ చాలా మంది విభిన్న కథలతో విజయ్ సేతుపతి వద్దకు వెళ్లినా.. ఆయన ఓకే చేయనట్లు తెలుస్తోంది. అయితే, పూరీ చెప్పిన కథకు మాత్రం విజయ్ సింగిల్ సిట్టింగ్‌లోనే ఓకే చెప్పేశారనే టాక్ వినిపిస్తోంది. మరి పూరీ ఎలాంటి స్టోరీ చెప్పారా? అనేదే అందరిలోనూ ఆసక్తిగా మారింది. ఇటీవలే 'మహారాజ' బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు విజయ్ సేతుపతి. ఆ తర్వాత వచ్చిన 'విడుదల పార్ట్ 2' సినిమాలోనూ తనదైన నటనతో మెప్పించారు.ఈ సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ టబు ఓ కీలక పాత్ర చేయనున్నట్లు ఇప్పటికే అధికారిక ప్రకటన వచ్చింది. ఈ సినిమా షూటింగ్ మేలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే నటీనటులు, ఇతర వివరాలను ప్రకటిస్తామని మూవీ టీం పేర్కొంది.

## రెమ్యునరేషన్ రూ.50 లక్షలకు పెంచింది



ప్రేమలు సినిమాతో సౌత్ ఇండస్ట్రీలో ఫుల్ ఫేమస్ అయిన హీరోయిన్ మమితా బైజు. మలయాళంలో విడుదలైన ఈ చిత్రాన్ని తెలుగులోకి డబ్ చేయగా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో తెలుగులో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. మమితా బైజు.. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది. ప్రేమలు మూవీతో కుర్రకారుకు ఫేవరేట్ హీరోయిన్ గా మారింది. మమితా తండ్రి బైజు కృష్ణన్ డాక్టర్.. తల్లి హోమ్ మేకర్. 16 ఏళ్ల వయసులోనే సర్వోపకారి పాలక్కారన్ సినిమాతో మలయాళీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.సైకాలజీ చదువుతూ మధ్యలోనే ఆపేసింది. ప్రేమలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది మమితా బైజు. మాస్ మహారాజా రవితేజ సరసన నటిస్తుందని వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ రాలేదు.ప్రేమలు సినిమాకు రూ.30 లక్షలు పారితోషికం తీసుకుందట మమితా... ఆ సినిమా సూపర్ హిట్ కావడంతో తన రెమ్యునరేషన్ రూ.50 లక్షలు చేసిందని సమాచారం. అలాగే ఇప్పుడు తమిళంలో ఆఫర్స్ అందుకుంటుంది మమితా. అలాగే తన ఫస్ట్ క్రష్ అంటే ఇద్దరు హీరోలు ఉంటారని తెలిపింది మమితా. బాలీవుడ్ స్టార్స్ షారుఖ్ ఖాన్, హృతిక్ రోషన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పుకొచ్చింది. వీరిద్దరే తన ఫస్ట్ క్రష్ అని తెలిపింది. ఇప్పుడు విజయ్ దళపతి చిత్రంలో నటిస్తుంది. డైరెక్టర్ బాల దర్శకత్వంలో ఓ సినిమాకు కమిట్ అయ్యింది. కానీ మధ్యలోనే ఈ సినిమా నుంచి తప్పుకుంది. బాల కొట్టడం వల్లే మమితా ఆ సినిమా నుంచి తప్పుకుందని టాక్ రాగా.. పర్సనల్ రీజన్స్ అని తెలిపింది మమితా.

## వైభవోపేతంగా జరిగిన ఫిలిం ఫైనాన్సర్ బంగారు బాబు కుమారుడి వివాహ మహోత్సవం

ఫార్మా రంగానికి చెందిన ఇద్దరు పారిశ్రామిక దిగ్గజాలు వియ్యమందితే ఆ వివాహ మహోత్సవం ఎంత ఘనంగా ,ఎంత వైభవోపేతంగా జరుగుతుందో చెప్పటానికి వేదికగా నిలిచింది హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్. ఏప్రిల్ 12 (శనివారం) రాత్రి జరిగిన ఆ వివాహ వేడుకకు సినీ, రాజకీయ, ఫార్మా రంగాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు తరలి రావటం వియ్యమందిన ఆ ఇద్దరు ప్రముఖుల పలుకుబడి, ప్రాభవాలకు నిదర్శనంగా నిలుస్తుంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్ఠాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్షియర్ ఆర్. సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈవీ రెడ్డి రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి వివాహ మహోత్సవం ప్రపంచ ఫార్మారంగంలో గొప్ప వ్యక్తిగా, శక్తిగా ఎదిగి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం బాలాజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సీతారామిరెడ్డి – రామ సీత దంపతుల కుమార్తె శిరీషతో వైభవోపేతంగా జరిగింది. కాగా బంగారు బాబుకు సినిమా రంగంతో ఉన్న విశేష అనుబంధం నేపథ్యంలో ఈ వివాహ వేడుకకు ఎందరెందరో సినీ ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేశారు. ప్రముఖ నటీనటులు డాక్టర్ మురళీమోహన్, నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, లేడీ సూపర్ స్టార్ విజయశాంతి, సహజనటి జయసుధ, ప్రముఖ నటులు, నిర్మాత, దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి, సాయికుమార్, రఘు బాబు, దాసరి అరుణకుమార్, తదితరులతో పాటు అగ్రశ్రేణి నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, కే.ఎస్. రామారావు, సి. కళ్యాణ్, సునీల్ నారంగ్, జెమినీ కిరణ్ ,మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు రవి, యెర్నేని నవీన్, లగడపాటి శ్రీధర్, డాక్టర్ వెంకటేశ్వరరావు, కే.ఎల్. కుమార్ చౌదరి, కే. అచ్చిరెడ్డి, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వ ప్రసాద్, బండ్ల గణేష్ తదితరులు హాజరయ్యారు. వీరితోపాటు ప్రముఖ దర్శకులు సుకుమార్, హరీష్ శంకర్, ఎస్ వి కృష్ణారెడ్డి, రేలంగి నరసింహారావు, బి.గోపాల్ వంటి దిగ్గజ దర్శకులు కూడా ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. అలాగే ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ ,ఎన్టీవీ అధినేత చౌదరి తో పాటు వైజాగ్ ఎంపీ భరత్, కడప ఎమ్మెల్యే శ్రీమతి మాధవి రెడ్డి వంటి రాజకీయ ప్రముఖులు కూడా ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తమ పట్ల అభిమానంతో ఈ వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించిన సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు అందరికీ బంగారు బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఘనంగా 'పోలీస్ వారి హెచ్చరిక' ఆడియో లాంచ్ ఈవెంట్!

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ '""పోలీస్ వారి హెచ్చరిక "" !. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్ధన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న అనగా శనివారం నాడు ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ని అతిధుల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ ఈవెంట్ లో తనికెళ్ళ భరణి గారు వాళ్ళ అబ్బాయితో ఈ సినిమా తీశారు. సినిమా కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా పాటలు విన్నాను. వినసొంపుగా చాలా బాగున్నాయి. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నాను. డైరెక్టర్ బాబ్జీ గారికి, నిర్మాత బెల్లి జనార్దన్ గారికి ఆల్ ది బెస్ట్ " అని అన్నారు.

ఇక ఆర్ నారాయణ మూర్తి గారు మాట్లాడుతూ.. " హాజరయిన వివిధ వామ పక్ష పార్టీల నేతలు శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు , యం ఎల్ సి సత్యం , సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ గారలు మాట్లాడుతూ "" వామ పక్షాల ఐక్యతను చాటేలా యీ సినిమా ఆడియో ఫంక్షన్ కు మేము హాజరయ్యాము.. ఒక గొప్ప సామాజిక లక్ష్యం తో మా ప్రజా నాట్యమండలి బాబ్జీ రూపొందించిన ఈ



మాట్లాడుతూ.. "నేను గతంలో బాబ్జీ తో కలిసి పని చేశాను. కానీ ఈ చిత్రంలో ఔట్ డోర్ లో ఉండటం వల్ల చేయలేకపోయాను. కానీ బాబ్జీ తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ కి వచ్చాను. ఈ సినిమా కంటెంట్ గురించి విన్నాను. ఆ కంటెంట్ విన్నాక ఈ సినిమాని కచ్చితంగా సపోర్ట్ చెయ్యాలి అనిపించింది. అంత బాగుంది. ఈ సినిమా కంటెంట్ పై నాకు నమ్మకం ఉంది. ఈ సినిమాని తప్పకుండా మీరు ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అని అన్నారు.

తమ్మా రెడ్డి భరద్వాజ గారు మాట్లాడుతూ.." సమాజంలో జరిగే చెడులను ప్రశ్నించే సినిమాలు రావాలి. ఈ సినిమా కూడా అలాంటి కోవకే చెందిన సినిమా. గతంలో ఎన్టీఆర్ గారు, సూపర్ స్టార్ కృష్ణ గారు, మోహన్ బాబు గారు లాంటి నటులు ఎర్ర జెండాను పట్టుకొని కమ్యూనిస్ట్ అంశాలతో చక్కటి సందేశాత్మక చిత్రాలు తీశారు. ఆ సినిమాలను జనాలు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు బాబ్జీ అలాంటి ఆశయాలతో ఈ సినిమా చేశారు. విలువలతో కూడిన సందేశాత్మక సినిమాలను కచ్చితంగా మనం సపోర్ట్ చెయ్యాలి. ఇలాంటి సినిమాని అందిస్తున్నందుకు డైరెక్టర్ బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్ కి అభినందనలు తెలుపుతున్నాను " అన్నారు .....!!

జయసుధ గారు మాట్లాడుతూ, " బాబ్జి సినీ పరిశ్రమ లోకి వచ్చినప్పటి నుంచి నాకు బాగా పరిచయం . చాలా అద్భుతమైన డైరెక్టర్.. ఇప్పుడు ప్రజా నాట్యమండలి వేదిక నుంచి వచ్చిన బాబ్జీ తీసిన ఈ సినిమా గురించి విన్నప్పుడు ఇది సమాజానికి ఉపయోగపడే అద్భుతమైన సినిమా అని అర్థమయ్యింది . ఇలాంటి సినిమాలు ఇంకా ఎన్నో రావాలి. ఈ సందేశాత్మక చిత్రం ఘన విజయం సాధించాలి. బాబ్జి గారు మంచి సినిమా తీయడం కోసం ఎంత టైం అయినా తీసుకొని ఆ సినిమా బాగా వచ్చే దాకా కష్టపడతారు. ఇప్పుడు ఆయన బిడ్డతో ఇంత మంచి సినిమా తీశారు. ఆయన నుంచి జనాలకి ఉపయోగపడేలా మంచి సందేశాత్మక చిత్రాలు మరిన్ని రావాలని కోరుకుంటూ, బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్ కి ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నాను" అని అన్నారు.

అజయ్ ఘోష్ గారు మాట్లాడుతూ...."" నాకు ఈ చిన్న గుర్తింపు రావడానికి కారణం కమ్యూనిస్ట్ పార్టీ ...నేను కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుడిని కాకపోయినా నా కుటుంబం అంతా కూడా కమ్యూనిజంకే సపోర్ట్ చేసింది. ఇప్పుడు ఈ సినిమా చెయ్యడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా లో నేను చాలా గొప్ప పాత్రను పోషించాను .... ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలి. ఈ సినిమా విడుదల తరువాత మా దర్శకుడు బాబ్జీ సక్సెస్ ఫుల్ దర్శకుడిగా సినీ పరిశ్రమలో తనదైన సంతకం చేసేస్తారు . నాకు అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ బాబ్జీ గారికి, ప్రొడ్యూసర్ జనార్దన్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను." అని అన్నారు....! ఈ పాటల పండగ లో విశిష్ట అతిథులుగా

సినిమాను జనం లోకి తీసుకెళ్లి దీనిని విజయవంతంచేయాలని , తద్వారా రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావడానికిరెండు రాస్త్రాలలోని మా పార్టీల , ప్రజా సంఘాల సభ్యులు , భిమానులు కృషి చేయాలని మేము ఈ వేదిక నుంచి సంయుక్తం గా పిలుపు ఇస్తున్నామని "" ప్రకటించారు ....!!!a

## ప్రమోషన్స్ లో జోరు పెంచిన ప్రముఖ నటుడు సత్యరాజ్

బాహుబలి సినిమాతో నేషనల్ వైడ్‌గా కట్టప్ప పాత్రలో సత్యరాజ్ అందరినీ అలరించారు. సౌత్‌లో సత్యరాజ్ హీరోగా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా వందల చిత్రాల్లో నటించారు. ఇప్పటికీ సత్యరాజ్ చేతి నిండా ప్రాజెక్టులతో కుర్ర హీరోలకు పోటీ అనేట్టుగా పని చేస్తున్నారు. సినిమాని ప్రమోట్ చేయడంలోనూ కుర్ర హీరోలతో పోటీ పడుతున్నారు సత్యరాజ్. సత్యరాజ్ ప్రముఖ పాత్రలో నటించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిదాల నిర్మించిన ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో టీం బిజీగా ఉంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ అలరించింది. పాటలు, టీజర్, గ్లింప్స్ ఇలా ప్రతీ ఒక్కటీ ఆడియెన్స్‌లో సినిమా పట్ల ఆసక్తిని పెంచింది. ప్రస్తుతం మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ట్రెండ్‌ను ఫాలో అయ్యారు సత్యరాజ్. 'అనగా అనగా కథలా' అనే పాట ఈ మధ్య రిలీజ్ అయి యూట్యూబ్‌లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తాత, మనవరాలి మధ్య ఉండే బాండింగ్‌ను చూపించేలా ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాట ప్రమోషన్స్‌లో భాగంగా సత్యరాజ్ రీల్స్ చేశారు. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో హీరోయిన్లంతా కూడా రీల్స్ చేస్తుండగా.. సత్యరాజ్ సైతం ఈ ట్రెండ్‌లో పాల్గొన్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమాను తనదైన శైలిలో ప్రమోట్ చేస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్ వంటి వారు నటించారు. ఇక త్వరలోనే మేకర్లు రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756